ఆర్యులారా నేనీనాటకమును ౧౯౦౯ సం॥ రమునరచి యింపంబూని కొలదికాలముననే బరిసమాప్తినొందించితిని నాకుసంస్కృతంబునగాని ఆంధ్రమునగాని పాండిత్యము లేకుండుటయు పండితప్రకాండుల సహవాసము చిన్నతనమునుండి లేకుంటయుం జేసి నారచనయందు స్ఖాలిత్యములుండకపోవు. పాండిత్యము పూర్ణముగా సంపాదించకయే కవిత్వమేల ప్రారంభించవలెనని కొందరియభిప్రాయమైయుండవచ్చును. తీయగాతీయగా రాగము దిద్దగాదిద్దగాగొప్ప అనునట్లే తప్పులతడికలో నాలుగల్లి నలుగురిలోపడినప్పుడుగదా లోపాలోపములు తెలియుటయు భాషాభివృద్ధి యగుటయు నని నేనీరచనకు బూనుకొంటినిగాని కేవలము పేరుసంపాదించుటకు మాత్రము కాదని అందరికి విన్నవించుచున్నాడ. గుణగ్రహణపారీణులగు నోమిత్రులారా మరాళము పాలునీరుగలసిన పాలనేరీతిగ్రహించునో ఆరీతిని తాము తప్పొప్పులు గలయీగ్రంథమును గ్రహించి నన్నానందింప జేయుదురని వేడుకొనుచున్నాడను.

8-12-09,
కొమరవ్రోలు.

ఇట్లు విన్నవించు విబుధజనవిధేయుడు,
రాళ్ళబండి నాగభూషణము.

ఈనాటకమునందు వచ్చుపాత్రలు.

పురుషులు.

శంకరుడు—కథానాయకుడు

హిమవంతుడు—పార్వతితండ్రి

జయశీలుడు—హిమవంతునిమంత్రి

నారదుడు—దేవఋషి

మహేంద్రుడు—దేవతలరాజు

దేవనంది—ఇంద్రసేవకుడు

బృహస్పతి—దేవగురువు

దేవలుడు—దేవదూత

కాముడు—కృష్ణునికుమారుడు

వసంతుడు—మన్మథునిమిత్రుడు

నంది—శంకరునిసేవకుడు

శిలాధరుడు—హిమవంతునిసేవకుడు

బ్రహ్మ

విష్ణు

సూత్రధారుడు

స్త్రీలు

పార్వతి—హిమవంతునికూతురు (కథానాయిక)

మేనక—పార్వతితల్లి

వాసంతిక—వనదేవత

రంభ—దేవవేశ్య

రతి—కాముని భార్య

జయ
విజయ } పార్వతి చెలికత్తెలు

కౌశికి—హిమవంతుని యింటనున్న యొక యోగిని

నటి

ఇంకను నిందు విద్యాధరులు, కులపర్వతములు, భూతము, వృద్ధాంగనలు సందర్భానుసారముగా వత్తురు.

శ్రీరస్తు.

దుర్గాత్రిపురసుందరీసహాయం.

మహీధరాత్మజా పరిణయము.

—oo❀oo—

నాంది.

ఉ॥ శ్రీరమణీమణీవిమలచిత్తసరోరుహచంచరీకుడం
భోరుహవైరిశేఖరుడు భూతగణేశుడు వాసవాదిబృం
దారకసేవితుండు గజదానవసంహరణుండు శైలసం
చారుడు భూరిసాంద్రగుణశాలి యశోనిధి మమ్ము బ్రోచుతన్

(సప్రమాణంబుగ పుష్పాంజలింబట్టి)

మ. ఎవడీలోకములన్ దలంపునను దా సృష్టించి రక్షించునో
ఎవడవ్యాజకృపాగరిష్ఠుడగునో యెవ్వాడనాద్యంతుడో
ఎవడీయద్భుతమైనసృష్టికృతికిన్ ఎల్లప్పుడున్ సాక్ష్యమా
భవుడున్ సద్భవనేశుడీశ్వరుడు భాస్వత్ప్రీమిమిమ్మోముతన్.

(అనిసభ్యులకు పుష్పాంజలింజల్లి)

(తనలో) ఆహా ఏమినాయదృష్టము నేటిదినంబున సక
లకళా కుశలులగు మహాజను లెందరెందరో మాయాటపాటల

సూత్ర-విను తే.గీ. సరసులు సుపండితేంద్రాదిసకలజనులు
నరయవచ్చుటగాంచి నేనంబుజాక్షి
నవరసస్ఫూర్తియగునయీనాటకంబు
నాడనెంచితివీరికాహ్లాదమొదవ.

నటి-అటులయినయుక్తమే

సూత్ర-(నటినిచూచి) ఓసీయీమహీధరాత్మజాపరిణయప్రసంగ
మునుగూడ మనస్సులోవిచారించుచున్న దానివలె గన్పించు
చున్నావేమి

నటి-ఈపరిణయప్రసంగముచే మనబాలబాలచండిక కనురూప
వరలాభమహోత్సవమెట్లు కలుగునని నిరంతరము నాహృ
దయము చింతాకులమగుచున్నది

సూత్ర-చెలీవిచారింపకుము ఏమనిన

చం. చెలులనభీష్టభర్తలతో జేరుపదత్స్వయంబెఱింగియా
నలువయెగూర్చుచుండుతననైపుణతన్నునమొప్పునట్టులా
సలిలజనేత్రపార్వతినిజక్రగనాహరుతోడగూర్పదా
చెలువముమీరయత్నమును జేసెడినారదమౌనివ్రాలెడిన్.

(అనియిరువురునిష్క్రమించుచున్నారు)

శ్రీరస్తు.

మహీధరాత్మజా పరిణయము

ప్రథమాంకము.

(అంతట నారదుడు గగనమార్గమున ప్రవేశించుచున్నాడు).

నార — హా ఈనిర్జరకార్యసంఘటనమునందలి కుతూహలము జన్మమెత్తినదాదిగ మున్మునిశ్చయముగా విడువకున్న యది యేమనిన

చం. మునుసతి పేరదక్షునకు బుట్టినదై నిజభర్తృవైరినా
తనిత్యజియించి శైలకులదైవగృహంబున బుట్టె నాసతీ
మణికిహిమాచలంబునదపంబొనరించు మహేశుగూర్పనే
ననిమిషకార్యసిద్ధికయి యద్రికులాధిపు నొద్దకేగెదన్

(అనినిష్క్రమించుచున్నాడు)

(అంతట సభామంటపమున జయశీలుడనుమంత్రితో హిమవంతుడు ప్రవేశించుచున్నాడు)

హిమ — అమాత్యకులతిలకా అస్మద్బాహుసంపాలిత సర్వపర్వతసహాచక్రంబులో భూసురులత్యంబును నిగమాగమాపారవేదులగుచు సర్వయాగక్రియాకరణపాటవంబుచే జె

నొందుచు తత్త్వజ్ఞాగాది సందీయమాన హావిర్భాగ సంజ
నిత ప్రమోదితీ సఫలమనోరథులగుచుధనుంజయోద్భవకర్వా
రబాధలనొందక సంతోషాయత్తచిత్తులై

శా. ప్రత్యూహంబును తెల్లవారుతరినిద్రం బాసిస్నానాదిస
త్కృత్యంబుల్నెరవేర్చివచ్చిహరునిన్ గీర్తించిశ్రద్ధాళులై
నిత్యంబున్ దమ వేద కార్యములసందేహంబులన్ దీర్చికొం
చ త్యానందమునొందుచున్నిగులసత్యజ్ఞానులైయుండిరే.

జయ—తదావిధంబున నే ప్రవర్తిల్లుచున్న వారలు

హిమ—మంత్రిశేఖరా అస్మత్పరాక్రమ ప్రభాభాసమానాఖిల
రాజ్యంబులో రాజులందరతిపరాక్రమ వంతులై

మ. పరధాత్రీధవులందరిన్ దునిమిసర్వప్రాభవ ప్రోపేతులై
ధరణీపాలనదక్షులైనియుతసద్ధర్మానాధ్యక్షులై
పరమానందము డెందమందునుదయింపన్ రాజ్యధర్మంబులన్
బరిశీలించుచు నెల్ల వేళలను బ్రహ్మానందులైయుండిరే.

జయ—ఆలాగున నేయున్న వారలు

హిమ—వణిగ్జనంబులును తమనైసర్గిక వృత్తులగు కృషి వాణి
జ్య వ్యాపారాదులయందు న్యాయంబుగవర్తింపుచు అస్మ
దాజ్ఞోల్లంఘనము శేయక నతిజాగరూకులై మెలంగుచున్న
వారలే

జయ—తత్ప్రకారంబున నే యున్న వారలు

హిమ—మంత్రిపుంగవా మనరాష్ట్రంబున శూద్రజనంబులు

త్రైవర్ణికులకు విధేయులై బ్రాహ్మణసేవకావృత్తి నొనరించుచు పురాణేతిహాస శ్రవణకుతూహలులై సుఖంబున్న వారలే

జయ—తద్విధంబుననే ప్రవర్తింపుచున్న వారలు

హిమ—అమాత్యవర్యా అస్మద్రాష్ట్రంబున ప్రతివర్షంబున మాసంబునకు త్రివర్షంబులు వర్షించుచు సర్వసస్యంబులు ఫలించి కొరంతయను మాట సిసుమంతయును లేక ఆబాలాది సర్వజనంబులు తమహృదయంబుల నమందానందంబునొందుచు సుఖంబున్న వారలే.

జయ—దేవా దేవరసింహాసనం బధిష్టించి రాజ్యపరిపాలనం బొనరించుచుండ ప్రజలకు కొరంతయను మాటకూడ కలదా వినుండు

గీ. ధరణి వర్జితబాధయై దనరుచుండె
ప్రజలు అన్యోన్యవైరముల్ వాయుచుండె
అలఘువిద్యావినోదులై యధిపులు బుధ
వితతి బ్రోచుచునుండెను సతము నిజము.

హిమ—మంచిది మదీయ హృదయం బానందంబునొందినది ఇవంటి మంత్రిసత్తముండుండ రాజ్యంబున కొరంతలుగూడ వాటిల్లు నా మంత్రివరా నేడొక మహాకార్యమును గురించి దేవియైన మేనకతో యాలోచించవలసి యున్నది కావున యింకమనము కొలువు చాలింతము.

జయ—చిత్తము (అని అందరును నిష్క్రమించుచున్నారు)

(అంతట నారదుఁడు ఓషధీప్రస్థపుర సమీపమునఁ బ్రవేశించి)

నార — (నలుదిక్కులం గలయఁజూచి) ఆహా యేమి ఈపుర వైభవము

సీ. మరకతమాణిక్య మౌక్తిక వైడూర్య పుష్పరాగ గోమేధిక
వజ్ర ప్రవాళాది వరరత్నములచేతఁ బరిఢవిల్లెడి ద్వారబంధములును
బంగారురంగారు శృంగారకుడ్యముల్ కిమ్మీరములుఁ గలగేహములును
అధికోన్నతంబులై యాకాశమార్గము న్నిమ్ముచునుండెడి శిఖరములును
దివ్యభవనంబులకు ముందుఁ దేజరిల్లు చల్వపందిరులునుఁ గల్గి చెల్వముగను
దనరుయిప్పురవిభవంబు తథ్యముగను నామనంబున కెంతొ నానంద మొసఁగె॥

(అని పురప్రవేశమభినయించి ముందుకుఁ జూచి) అంతరిక్షము నొరయు శృంగముల తోడ నక్షత్రపథము నంటుచున్న యిది యే సకలకులాచల చక్రవర్తియగు హిమవానుని మేడ (అని లోపల ప్రవేశించి ఆకసమువంక జూచుచు) ఓయీ ద్వారపాలకా గిరీంద్రుఁ డెచ్చట నున్నవాఁడు ఆ! ఏమనుచున్నావు పురాణియైన మేనకతో గూడి నెద్దియో విచారించుచు లోపలి మంటపమున నున్నాఁడనియా అటులయిన కార్యము విన్నవించుటకిది తగిన సమయమే (అని హిమవంతుని జేర నడచుచున్నాఁడు)

(అంతట హిమవంతుఁడు మేనక కొలఁది పరిజనమును ప్రవేశించుచున్నారు)

హిమ — మనోహారీ కన్యాపితృత్వ మెంతయు గృహస్థులకధికతర దుఃఖముఁ దెచ్చునుగదా మనబాలయగు పార్వతి పరిణయ యోగ్యురాలయ్యెఁ గదా.

మేన—దేవా తాము శలవిచ్చినట్లు మన బాల పెండ్లి యీడున కువచ్చినది.

హిమ—దేవి ఇంకొక మాటవినుము.

తే.గీ. కమలవైరికిబహుళపక్షంబునందు
కళలుగ్రమముగక్షీణించుకరణినాకు
బాలయౌగౌరికనురూపవరునిఁగూర్ప
జిక్కుచున్నది దేహంబు స్మేరవదన.

మేన—దేవా దివారాత్రములయం దీకార్యమునే విచారించు చున్న నాకుమాత్రము దేహమట్లుతోఁచుచుండలేదా.

హిమ—(ముందుకుజూచి) దేవి వీణావిశారదుండగు నారద ఋషీశ్వరుండిటేవచ్చుచున్నాడు వారికర్ఘ్యమునుఁగైకొని రమ్ము.

మేన—చిత్తము (అనిఅట్లుచేయుచున్నది)

నార—(హిమవంతుని సమీపించుచున్నాడు)

హిమ—(లేచిదోసిలియొగ్గి)

చం. మునికులచంద్రపాపహరభూరితపోధనపుణ్యమూర్తిస
జ్జననుతకీర్తిపాత్ర భవసాగరతారణయానపాత్రమా
చనువుగనీదుపాదజలజంబులకుఁ బహుభక్తితోడవం
దనమొనరించుచుండితిసతంబుత్రిలోకవిహారనారదా.

(అనినమస్కరించుచున్నాడు)

నార — మహీంధ్ర రాసీకు స్వాగతము.

హిమ — (పీఠమునుజూపి) మహాత్మా మణిమయంబగు నీపీఠంబ లంకరింపుము.

నార — మంచిది (అని అట్లు చేయుచున్నాడు)

హిమ — (అర్ఘ్యమును సమర్పించుచున్నాడు)

నార — (గ్రహించుచున్నాడు)

హిమ — (సంతోషముతో చేతులు మోడ్చి)

తే గీ. అఖిలకోర్కెలవిడనాడియధికముగను
దపమునోనరించిభగవంతుకృపనుగాంచి
దనరుమీవంటిమునులసందర్శనంబు
నల్పపుణ్యులమైనమాకునబ్బు టెట్లు

నార — రాజా చతురాశ్రమోపకారులగు మీవంటిగృహస్థుల ను నిస్పృహులైననుమావంటివారు చూడతగినదే.

హిమ — తామునిలవిచ్చినదియనుగ్రాహ్యావిషయము.

నార — అనుగ్రాహకు ననుగ్రాహ్యతయందు సందేహమేమి కలదు మఱియు పుణ్యభూమివగునీవు మాకుదర్శనీయు డవే ఏమనిన

ఉత్సాహము. సర్వలోకమాన్యయైనజహ్నుపుత్రిమున్ను యా
శర్వశిరముడిగ్గినిదుశృంగమపల్రబకక్క దాణ

చెల్వముగను జేరెననుటఁ జేతగాదెనాపెనీ
సర్వభువనపావనయునిసకలజనులుపొగడుటల్.

హిమ — మునీంద్రా తమపాదారవింద శేవకుడగు ఈదీనునిం
దామింతగా స్తుతింపనేల.

నార — రాజా నీకు

ఆ. వె. అనుపమానకళలకాస్పదులిద్దరు
గంగగౌరులనగగలరుసుతలు

హిమ — అవునిది నిజమే

అందుగంగమున్నె యనురూపవతిసింగా
వారిరాశిప్రేమువడసెగాదే.

హిమ — ఇదియునునిజమే

నార — అందునీరెండవకుమారి నెవ్వరికీయనుద్దేశించినావు

హిమ — మునీంద్రా ఈసంగతినేవిచారించుచు నామనంబత్యం
తమనుతాపంబొందుచున్నయది

నార — రాజానీకుమారికి సర్వజగద్భర్తభర్తకాగలదు

హిమ — ఆ సర్వజగద్భర్తయెవరో తామేశలవీయసమర్థులు

నార — (తనలో) ఇప్పుడితని కప్పరమేశ్వరుని మాటచెప్పకసా
మాన్యవాక్యములచే వెళ్ళఁబుచ్చెదను (ప్రకాశముగా)
రాజా మేమీావృత్తాంతమును దివ్యదృష్టిచే గనుంగొని నా
రము అదేదనిన నీకుమారి లోకాతీతుడగు నొకవరునిబొం

దగలదు ఇట్టివానిచసి విశేషించి తెలసికొనుము

హిమ—మునీంద్రా లోకాతీతుడనుమాటచేతనే ధన్యుడనైతిని

నార— మహీధరేశ్వరా

అ. వె. నీసుతామణిమునునీపుణ్యవశమున
నాదిశక్తిధరణినవతరించె
అనుపమానకళలకాస్పదమగునీపె
దరుణులందరివలెందలపవలదు॥

హిమ—తమయాజ్ఞానువర్తినయ్యెదను

నార—మీయభివృద్ధికొరకిం కొకహితమునుం గూడం జెప్పెద
వినుము

హిమ—శెలవీయబడుగాక

నార—ఉ. ఎవ్వడుదాల్చునీభువన మెల్లనురూపము లెన్నిదింటిచే
యెవ్వడులోచనత్రితయమేర్పడెవెల్గులునెల్లంగూర్పగా
యెవ్వడు దేవతాసమితినెన్నగనీశ్వరశబ్దవాచ్యుడో
యవ్విధుమాళినీచరియలందుదపంబొనరించుచుండెగా.

హిమ—అవును చేయుచున్నాడు.

నార—అందుచేతస్వయముగా నీయొద్దకువచ్చిన నాయిందుశే
ఖరుంబూజింపుమని నీకుమారికాజ్ఞయిడుము.

హిమ—చిత్తము అటులనే చేసెదను

నార—(స్వగతము) విత్తనమునాటబడినది జరుపదగిన కా

ముసామాన్య వాక్యములచే వెళ్ళఁబుచ్చితిని అందుచేతనే నింక బోయెదను (అనిప్రకాశముగా) మహీంధ్ర రానే చెప్పినట్లు తప్పక నప్పరమేశ్వరుని పూజింపుమని నీకుమారికిఁ జెప్పు ము నే నేగుచున్నాను.

(అనినిష్క్రమించుచున్నాఁడు)

హిమ — (నారదునిఁజూచి)

తే గీ. పగటిపూటను దనదనుప్రభలచేత
నాల్గుదిశలందు వెన్నెలనలరఁజేసి
నాకమున కేగుచున్నాఁడు నారదముని
బరిధవిల్లఁగ యాశీత భానుపగిది.

(అనిమేనకతో) దేవి నారదమౌని వాక్యములాలించితివా

మేన — లోకాతీతుఁడను మాటవింటిని

హిమ — (స్వగతము) లోకాతీతుఁడనుమాటను బట్టియు జరుప దగినకార్యమునుపదేశించుటఁబట్టియు నాకూతునకీశ్వరుఁడే భర్తయగునని సూచింపఁబడుచున్నది మేనకతో మనోహరీ గౌరిని ఈశ్వరపరిచర్య జేయుటకు నియోగింతమురమ్ము

మేన — చిత్తము (అని అందరునిష్క్రమించుచున్నారు)

ఇది ప్రథమాంకము.

శ్రీరస్తు.

మహీధరాత్మజా పరిణయము

ద్వితీయాంకము.

(అంతట వాసంతికయను వనదేవత ప్రవేశించుచున్నది)

వాసం——తపోనియమమందుండిన యిందుధరునకు నందనవనమునుండి పూజాపుష్పములు గైకొని రమ్మని సుందరశరచ్చంద్రమౌళి పదారవిందవందితుండగు నందీశ్వరుని చేత నాజ్ఞాపించబడితినిగదా అందుచేత తత్ప్రకారమునఁ బ్రవర్తించెదను (అని ముందుకు నడుచుచున్నది) అంతట రంభ ప్రవేశించుచున్నది

రంభ——దురాత్ముండగు తారకాసురుని బందీగ్రహణభయముచేత నచ్చరులు మేరుపర్వతగుహలలో డాగియున్నారు నేనో కుబేరనందనుండగు నలకూబరుని విడచి యొకనిముసమైనను బ్రాణములు నిలుపజాలక పోవుటచే వానియొద్దకుఁ బోవుచున్నాను (అని ముందుకు నడచుచున్నది)

వాసం——(రంభనుజూచి) అదిగో ప్రియసఖియగు రంభ యిట్లే వచ్చుచున్నది ఆమెను సమీపించెదను (అని అట్లు చేయుచున్నది

రంభ——(వాసంతికనుజూచి) ఓహో ప్రియసఖియగు వాసంతి

కయిదిగో సఖీమణికి జయమగుగాక.

వాసం——సఖీ నీ వెచ్చటికేగుచుంటివి

రంభ—తారకాసుర బందీగ్రహణ భయముచే శంకితులగు న
చ్చరులు మహామేరుగుహాలలోడాగియున్నారు.

వాసం—అవును వాడంతటి దుష్టశీలుండేయగును.

రంభ——మన్మనోహరుండగు నలకూబరునిఁ జూడక నొకత్రుటి
యైనను బ్రాణములు నిలుపఁజాలని సంగతి నీవెఱుఁగుదు
వుకదా.

వాసం——అవునదియు న్నే యెఱుఁగుదును ఈభూమండలమున
మీయిరువురి యన్యోన్యానురాగము సుప్రసిద్ధమే కదా.

రంభ—తుంటవిల్తుని వింటనుండి అతిరభసంబునఁ బయలువెడ
లు బాణములుపీడింప మనసు కలిగి ప్రియసఖులతో జెప్ప
కయే కుబేరనందనునిఁ గలయఁబోవుచున్నాను

వాసం——అట్టి మీయన్యోన్యానురాగమునకిట్టి వ్యాపారముఁ
దగును.

రంభ--నీ వెక్కడికేగుచుంటివి

వాసం--యింద్రాదిబృందారక వందిత పదారవిందుండును ని
ర్మలానంతహృదయుండును నిర్వికారుండును నిరామయుం
డును నిరంజనుండును భగవంతుండునునగు పరమేశ్వరునకు
నందనవనమునుండి పూజాపుష్పములదెమ్మని నందీశ్వరునిచే
నియోగించబడి అచటికిఁబోవుచుంటిని.

రంభ--అచ్చటినవీన వృత్తాంతములేమి

వాసం--జనకునియనుమతిని ననుదినంబును నెచ్చెలులంగలసివచ్చి పార్వతి ప్రమదాధిపుని సేవించుచున్నది.

రంభ--అందుకుఫలమేమి.

వాసం--మహాదేవుప్రసాదమే

రంభ--బాగున్నదికాని నీవునందీశ్వరునియాజ్ఞ నెరవేర్పఁ బొమ్ము నేనును నాతలంపు నెరవేర్చుకొనఁ బోయెదను.

(అనియిరువురు నిష్క్రమించుచున్నారు)

ఇదివిష్కంభము

(అంతట విజనసభామంటపమున మహేంద్రుడు ప్రవేశించుచున్నాడు)

మహేం--(మంటపద్వారముజూచి) ఓరీ ఎవఁడురాయక్కడ

దేవనంది--(ప్రవేశించి) దేవా ఇదుగోవచ్చినాడను

మహేం--నేడొకమహాకార్యమును గురించి యోచింపవలయును కావున ఆచార్యుండగు బృహస్పతులవారినిఁ దక్క దదితరుల రానీయక జాగరూకతతోఁగావలియుండుము

దేవనంది--చిత్తము (అనినిష్క్రమించుచున్నాడు)

బృహ--(ప్రవేశించిముందుకుజూచి) ఏమి ఈనిర్జరేంద్రుడు విజనసభామంటపమునందున్నవాడు

(కొంచమాలోచించి) ఓహో

ఉ॥ కాంచునుకొన్ని కన్నులతొ కాంతిదొరంగ శిపప్రజచాపమున్
గాంచునుకొన్ని కన్నులతొ కంజదళాక్షులనర్గకాంతలన్
గాంచును భృత్యదండములఁ గన్నులకొన్నిటనిట్టులుండిక
న్నించుసహస్రనేత్రుఁడు మదిన్ ఘనచింతన సేయనట్టెడున్

అందుచేత నీమహేంద్రునిఁ సమీపించెదను

(అనిసమీపించుచున్నాఁడు)

మహేం--(బృహస్పతినిఁజూచి పీఠమునుఁజూపుచు) దేవా ఈపీఠంబలంకరింపుఁడు

బృహ--మంచిది (అనిఅట్లుచేయుచున్నాఁడు)

దేవనంది- (ప్రవేశించి) శచీమనోహరా జోహారు

మహేం--ఏమిరా సమాచారములు

దేవ-- దేవదూతయగు దేవలుఁడు తనదొకవార్తకలదని విన్నపంబొనరించుచున్నాఁడు

మహేం--అట్లయిననతనినొక్కని రానిమ్ము

దేవ-- చిత్తము (అనినిష్క్రమించుచున్నాఁడు)

దేవలుఁడు--(ప్రవేశించి) ఈప్రభువు ఆచార్యుండగు బృహస్పతితో నేదియోవిచారించుచు విజనసభామంటపమునందున్నవాఁడు అయినను సమీపమునకుఁబోయెదను (అనిసమీపించి) దేవరకు జయమగుగాక

మహే--దేవలా విచారించుచున్నవానివలె గన్పించుచున్నావేమి

దేవ--తారకాసుర బందీగ్రహణ భయముగాక మాకువేరువి

చార మేమున్నది.

మహే-- ఇప్పుడు క్రొత్తయపరాధ మేమున్నది

దేవ-- హద్దుమీరిన అసురపీడ దేవరతో నెట్లుమనవి చేయుదును అయినను

ఉ॥ ఇప్పని జేసె దారకుడు ఇప్పని సేయగ లేదటంచు నే
నిప్పుడు నీకు జెప్పుటయ దేటికి దేవర నీ వెరుంగవే
చెప్పుటకొప్పు కార్యముల జేయుట లేదెదు రేరు లేమి చే
చెప్పగరాని కార్యముల జేయుట మానుట లేదధీశ్వరా॥

మహేం---- అవును వాడంతటి దుష్టశీలుండెయగును మరేమి చేయుదుము అసమయమయ్యెను ఏమనిన

ఆ. వె. నముచిబలునివృత్రనామా వశిష్టుల
గానొనర్చిగిరులగరులనరకి
జగము లెల్ల బ్రోవజాలు నాకిపుడడ్డు
వచ్చె దారకు నెడబ్రహ్మవరము.

అందుచేతనే యాకలుషాత్ముని యాక్రమణమునకులోబడవలసి వచ్చినది లేకున్న వానిగర్వంబడంచుట కొక్కనిముసముబట్టునా అదియునుంగాక

తే.గీ. కాలగతిదప్పహైన్యంబుఘనులకైన
ననుభవింపకదప్పదునల్పు జేత
జగములనుమూటి వెలిగించు చండకరుడు

చిన్న మేఘము చేతఁ సంఛన్నుఁడవడె
కావున చింతించక నిప్పుడాకి లుషాత్ముఁడొనర్చిన యాపరాధ
మేమొ చెప్పుము.

దేవ—అవధరింతురు గాక

చ. ఖలుఁడయి వాఁడు దేవనదిఁ గల్గుసువర్ణమయంబులైనయా
నలినములన్ని ట్రెంచునిమి నందనభూమిజనించునట్టిసం
తుల మొదలంటగాదునిమిదొంగి లెమానురధేనువక్కటా

(అనిసగము జెప్పి యూరకొని కన్నీరువిడచుచున్నాఁడు)

మహేం—అవశిష్టముగూడ జెప్పుము

దేవ—(కన్నీరుదుడుచుకొనుచు)
సురరమణీకచగ్రహముఁజూపదలంతురు కిమ్మటాఖలుల్

(అనిమరలకన్నీరువిడుచుచున్నాఁడు)

మహేం—దేవలా దుఃఖింపకుము

తే.గీ. మదముగదురగనీరీతినడరిపడెడు
చెనటిదారకుఁడికమీఁద జెడకబోఁడు
పొడవెసంగుతరంగములడఁగకున్న
పోటుగనిసముద్రంబుపాటుగనదె.

దేవ—(కన్నీరుదుడుచుకొనుచు) భవిష్యత్తునకేమి లెండి మ
హోన్నత సౌఖ్యసంధానులగు నిర్జరులిప్పుడిట్టిహీనములనుభ
వించుచున్నారుగదా

మహేం.—దేవలాసీకాసందియంబేల

తే.గీ. హీంసతోన్నతములవి రెండున్న తులకె
గాక నల్పులకెబ్బంగిఁగలుగవచ్చు
నమలులైనట్టి భాస్కరహిమకరులకె
గాక గ్రహణంబు మరితారకలకుఁగలదె.

కావున చింతించక నీవు సముచిత కార్యముల జేయుటకుఁబొమ్ము కొన్ని దినములలో దానికి బ్రతిక్రియ కాగలదు.

దేవ.—చిత్తము (అని నిష్క్రమించుచున్నాడు)

మహేం.—ఆచార్యా

ఉ. ఇప్పని సేయవచ్చు నిపుడిప్పని సేయగ రాదటంచు దా
నెప్పుడు నించుకంతయును నెంచక ధర్మము బాపకుర్కుఁడై
యెప్పుడు దేవసంపదలనేచుచునుండెడి తారకాసురుం
డెప్పుడు చచ్చునద్దియువు జేవినుపింపగ దేగురూత్తమా.

బృహ.—దేవా గడచిన దినమునందే మేము నిర్జరులతో గూడి సృష్టికర్తయగు పద్మసంభవు నొద్దకేగి యమగ తారకుడు షణ్ముఖుని చేత గాక తదితరులచే జావడని యవ్విరించి యానతిచ్చెను.

మహేం.—అతని జన్మమునకు పాయమెద్ది

బృహ.—అవధరింపుము

తే.గీ. అచలకులనాధు చరియలయందు దపము
సల్పుచున్నాడు నిశ్చింతశర్వుఁడిపుడు

యెద్విధంబునన్నైనసీయూశ్వరునకు
గార్తిపైగోర్కెలెన్నగగలుగుగాత.

పిమ్మట వారిరువురికుదయించు కుమారుండే సేనానియైమీ
మనోరథమీడేర్చగలడని యానతిచ్చెను.

మహేం—అప్పరమేశ్వరుఁడు పార్వతినేలాగున బరిగ్రహించు
ను పిమ్మటవారికుదయించు కుమారుఁడెన్నఁడు మనమనోర
థమీడేర్చును.

బృహ—మహాత్ములవచనములూరకబోవు

మహేం—(జ్ఞప్తికి తెచ్చుకొని సంతోషముతో) పద్మసంభవుం
డాజ్ఞాపించినకార్యము నెరవేరునట్లుగా బొడసూపుచున్నది
ఎట్లనిన జనకుని యనుమతిననుదినంబును నెచ్చెలులంగలసి
వచ్చి శైలకన్యక నిత్యానంద నిజస్వరూపుండును నిరంజ
నుండును దుష్టనిగ్రహశిష్టపరిపాలకుండును భగవంతుండును
నగు శంకరుని శేవించుచున్నదని రంభవలనవింటిని.

బృహ—అటులయిన మనకార్యము సిద్ధించినదే

మహేం—యింతమాత్రము చేత నేనా

సీ. అతిమనోజ్ఞంబులైయాహ్లాదకరములౌయత్యంతమధురవాక్యములచేత
బరిపరివిధముల భ్రాంతికల్పనజేయుచారుకటాక్షవీక్షణలచేత
బాగుగదొలగినపయ్యెదసవరింపగాగల్గుకంకణక్వణముచేత
నియమపుపలరాజు జెరుకుసింగణులట్లురమ్యంబులగుభ్రూవాలతలచేత
తూరితూరికినప్పరోత్పత్తియంబు। నలుపుతాదృశవిభ్రమసమితిచేత
స్ఫారమిసుమంతమనమునఁబడయనట్టి। తపశిరత్నంబుసుమిచంద్రధరుడనంగ

నిఖిలభువనైకరక్షకుండును నిర్మలానంద చిత్తుడును సర్వ

జగన్మండల సృష్టిస్థితిలయకారుండును నగునాఖండపరశుని
వశీకరణమునకు గౌరీపరిచరణమే పాటివి

బృహ.—మహేంద్రా అందరిసుందరులవలె నామెనుమాత్ర
ముదలంపఁబోకుము ఎందుచేతనన

తే.గీ. చంద్రబింబసమానయాస్యంబుగల్గి
మనసుహరియించునొక వింతమహిమగల్గి
దనరుచున్నదిసుమ్మియాదంతిపుత్రి
అలరువలరాజుసమ్మోహనాస్త్రమనఁగ.

మహేం—(సంతోషముతో) శబాస్ వలరాజని చెప్పుటచేత
నాతడే యామహేశ్వరులఁగూర్పఁగలఁడని నాకుఁదోఁచు
చున్నయది

బృహ—(సంతోషముతో)

తే.గీ. సకలజగములశాసింపజాలునట్టి
మీమనీషంబుమిక్కిలిమెరయుచుండు
కరముశాంతికపౌష్టికకర్మములనె
యేమరకనిల్చుమాబుద్ధియెల్లనెడల.

ఏమనిన మాబుద్ధియు నీయాలోచనవైపుగదయ్యె కావున
శీఘ్రమె కామునిబిలువనంపుము.

మహేం.—(ద్వారమువంకజూచి) ఎవఁడురాయక్కడ

దేవనంది—(ప్ర) దేవాయిదేవచ్చితి

మహేం—శేవకా కామునిసత్వరమె బిలువుము

దేవ—చిత్తము (అనినిష్క్రమించుచున్నాడు)

(అంతట కాముడురతివసంతులతోఁ బ్రవేశించుచున్నాడు)

కాము—మిత్రుడా వసంతుడా ఏమి ఈనిర్జరేంద్రుండకాలమున బిలువనంపినాడు

వసం—నేనిట్టులదలంచుచున్నాను ఎట్లనిన

ఉ. ఎన్నగరాని నేరమున నెవ్వతెయో చెలి నెమ్మనమ్మున
త్యున్నతకోపమూనితననూరకెసందనమాచరింపగా
క్రన్ననగోసమూనితుదికాంతనుతాఁ బ్రతిమాలనోడినీ
ప్రన్నన మోహనాస్త్రమునభామమదిఁ కరగింపఁజూచెదుఁ.

కాము—అట్లయిన అందరమును సమీపమునకు బోవుదము రమ్ము (అని కాముడు రతివసంతులతో సమీపించుచున్నాడు)

మహేం—(కామునిజూచి సంతోషముతో) అడుగో సతీమిత్ర సమేతుడై

తే.గీ. ఎడలువగులంగఝుమ్మనిరొదలజేయు
భృంగములబారునారియైబరిఁగవిల్లు
విల్లుభుజమున దాల్చిదా మెల్లమెల్ల
పచ్చవిల్తుడుదానిటువచ్చుచుండె.

కాము—(రతివసంతులతో మహేంద్రునిసమీపించి) దేవా వందనము

మహే—మదనా నీకుస్వాగతము (అనిపీఠమునుజూపుచు) మి

త్రుడా యింకనువసింపుము

కాము—చిత్తము (అనిరతివసంతులతో కూర్చునుచున్నాడు)

బృహ—ఓయీ కాముడా మాన్యచరితుండవగునిన్ను మహేంద్రుడు మన్నించుట మిక్కిలిపొసగియున్నది

కాము—(లేచినిలిచియొగ్గి) నిర్జరేంద్రా

చం. ప్రభువయిముజ్జగంబులకు బాహుబలాఢ్యుడవైనయట్టియో
శుభకరనీకు నావలనసొంపగు కార్యమదెద్దినైజన
త్ప్రభలదిగంతరాళములమండగ జేయగజాలునా ప్రభా
ప్రభువొక చిన్నదివ్వె తన భాసలుచాలక కోరబోవునే.

బృహ.—కాముడా అట్లనబోకుము ఏమనిన అసామాన్యమగు ధనుర్విద్యదాల్చి జగద్ధితమై వెలుగుచున్న నీ బాహువొక్కటియే ఈనిర్జర కార్యము నెరవేర్పదగియున్నది.

మహేం—మిత్రుడా కాముడా

తే.గీ. గిరులగరులనుదునుమాడి మెరయు సాదు
పతికిదుర్వారమెద్దియాపనియొనీదు
పువ్వుటమ్మునగానుండిపొల్చుచుండె
నవురనీవెంతదోర్బలుడగుదొకాని.

కాము—(గర్వముతో) ఎవ్వడునీకు శత్రుత్వ మొనరించుచున్నాడో వాడు

తే.గీ. మానికులోత్తముండైననుదనుజుడైన
మనుజుడైనను ముగ్ధేందుమౌళియైన

వినుసురాంగనలకటాక్షవీక్షణముల
నిముసమునఁగట్టివై చెదనీరజాక్ష.

మహేం——(బృహస్పతినిజూచుచున్నాఁడు)

బృహ.——(మహేంద్రునిజూచికామునితో) ఓయికాముఁడా యిప్పుడు ముగ్ధేందుమౌళియని నీచేతనెవ్వఁడు చెరమార్గముగ బరిగణింపబడియె ఆముగ్ధేందుమౌళియిప్పుడు నిరతిశయశీలాంతఃకరణుండై మంచుకొండను తపం బొనరించుచున్నవాఁడు.

కాము——తరువాత తరువాత

బృహ——సౌభాగ్యమయమగు సాలభంజికయనుబోలె విగ్రహముదాల్చిన సౌందర్యదేవతయో యనజంగమవల్లి కామతల్లికామంచుమలపట్టి యనుదినంబును జనకుని యనుమతినినెచ్చెలులం గలసివచ్చి యిందుశేఖరుని శేవించుచున్నది

కాము——తరువాత తరువాత

బృహ——అప్పార్వతీపరమేశ్వరుల కలయికయందు దేవతలకు మహాకార్యసిద్ధికలదు అదియును నీసహాయముననే కాదలచియున్నది.

కాము——(తనలో) ఎప్పుడును తనశక్తిఁదానెరుగమి నరులకాత్మనాశనము దెచ్చునుగదా ఎందుచేతనన ఆత్మశ్లాఘాపరాయణతభగవంతుని సామాన్యునిగాబరిగణించితిని

వసం——(తనలో) అనుకున్నదొకటి జరిగినదొకటి

తే.గీ. మోహనాస్త్రము చేదోయిఁ బూని యెపుడు
యింతులను నేచఁజూచెడి కంతుఁ డెచట
జగములను మాటి శాసింపఁజాలు నట్టి
మహిమచే యొప్పు యాఖండపరశు వెచట.

రతి—(తనలో) అయ్యో ఫాలాక్షుఁడు జయింపదగిన వాఁడనుటచే మాకు నిశ్చయముగా గడుకీడు మూడినదే.

కాము—(తలపంకించి తనలో) అయినను సకలజనులలో గడునల్పుండనగు నావలనఁగూడ మహోన్నతులగు నిర్జరులు కార్యము నపేక్షించుచున్నారు గావున నేనాత్మనాశనమునకయిన నోడంబడి యీకార్యము నెరవేర్ప ప్రయత్నించెదను (అని తలవంచుకొని యాలోచించుచున్నాఁడు)

మహేం—(చూచి) మిత్రుఁడా కాముఁడా

తే.గీ. ఈవు మోహనపస్త్రంబు నెక్కుఁబెట్టి
నిలతువేనియు ధైర్యంబు నేలఁగలిపి
మురువు దళుకొత్తు గిరిజ నెమ్మొగము వంక
నరయకుండుట నా చంద్రధరుని తరమే.
కావున నీస్వల్పకార్యమున కాలోచింపకుము.

కాము—దేవర సెలవొసంగినట్లు చేశెదను.

వసం—మిత్రుఁడా కాముఁడా మక్కంటిని బోబరుచు కొనగలవా

కాము—(గర్వముతో)

తే.గీ. ఏను మోహనపస్త్రంబు నెక్కుబెట్టి
నిలతునేని యుధైర్యంబు నేలగలిపి
చంద్రబింబంబు బోలుయానఖియయాస్య
మరయకుండుట నారాజధరునితరమె.

వసం — ఈమాటలకేమివచ్చెను లెమ్ము

ఉ. మాటలకేమి పేదరికమా నెరవేర్చుటదుర్లభంబు నీ
యాటలు సాగనిచ్చుటకు యజ్ఞదళాక్షులుగారు సూవెసూ
పోటరియైన మృత్యువును పొంకమడంచిన నీశ్వరుండు నీ
మాటలు మానుమింక హనుమంతునిముందర కుప్పిగంతులా.

కాము — ధీమంతా వసంతా యీనిర్జరకార్యము దుర్ఘటంబైనను సాధ్యమైనంతవరకు నెరవేర్ప ప్రయత్నింపక మాననుఅదియునుంగాక.

తే.గీ. పాయువాడను ప్రియమును ప్రాణమైన
నీవిబుధకార్యమును జేయనిప్పుడేను
జగతినుపకారపరులుయాశంబు దిశల
నలరమృతజీవులగుచుందురమలచరితా.

వసం — అట్లైన సరే నీయిష్టము వచ్చినట్లు చేయుము.

కాము — మహేంద్రునితో దేవా నాకింకేమియాజ్ఞ

మహే — దేవకార్యము నెరవేర్చుటయే

కాము — తాము శెలవిసంగినట్లు చేసెదను

మహేం—బృహ—చేయెత్తి

మ. కలుగుంగావుతనీకుమంగళమమోఘశ్రేయముల్దాప్పుచి
వ్వ్యలకోర్కెల్దగనిన్నుబ్రోచశరముల్ బుంఖానుపుంఖోదయం
బులుగానీభుజశక్తిమించుతయశంబుల్ వెల్గులోకాళికిన్
ఫలమందించుపరోపకారివగునీభవ్యంబమోఘంబగున్.

కాము—(రతివసంతులతోనిష్క్రమించుచున్నాడు)

మహేం—బృహస్పతితో ఆచార్యా అబ్జసంభవునాజ్ఞానుసార
ముగా కార్యము మనచేతనేచేయబడినది కార్యశిద్ధినిగురించి
యదృష్టముకలశివచ్చునని తోచుచున్నది.

బృహ—అవునదియట్లే

మహే—అట్లుస్థాణ్వాశ్రమమును గురించి జనుచున్న కాముని
యనంతరవృత్తాంతము తెలిసికొనివచ్చుటకై నారదముని
నంపబ్రయత్నించెదను.

బృహ—మంచిది నేనును ప్రస్తుత కార్యశిద్ధికొరకుకులదేవతలనా
రాధింపనరిగెదను.

(అనినిష్క్రమించుచున్నాడు)

(అందరునిష్క్రమించుచున్నారు)

ఇదిద్వితీయాంకము.

—○○※○○—

శ్రీరస్తు.

మహీధరాత్మజా పరిణయము

తృతీయాంకము.

(అంతట మహేంద్ర బృహస్పతులు ప్రవేశించుచున్నారు)

మహేం.—గురువరా మదనుఁడెద్విధ శరసాధనమునన్నైన మృత్యుంజయుని వశపరుచుకొనునా లేక భీముండగునాభీమునిం దేరియైనంజూడఁజాలక పారివచ్చునా అటుగాకున్న మహాకోపాంధకార చేతస్కుండగు కాలకంధరుని ఫాలనయనానలజ్వాలలకు మిడుతయగునా యెట్లుజరుగనున్నదో గానరాకున్నది (యెడమకన్నదురుటసూచించిశంకతో)

తే.గీ. అక్కటా యెడమకన్నిప్పుడదరుచుండె
సురవితతికార్యమెటులైనజెరుచుకొరకు
సిద్ధముగనున్నయీవిధిచేష్టలెల్ల
విదితముగ నాకునెరిగించునదియు వ్రాలె.

బృహ.—అమంగళము ప్రతిహతముగాక మహేంద్రా ఇప్పుడీ శకునమునుఁబట్టి యోచింప తద్వృత్తాంతమాసాంతముగ దె

లిసికొని నారదమౌనివచ్చునని తోఁచుచున్నది.

(అంతటనారదుఁడు ప్రవేశించుచున్నాఁడు)

నార—(తనలో) నిర్జరేంద్రుని యాజ్ఞానుసారముగా స్థాణ్వాశ్రమమునుగురించి బోయెడి కాముని యనంతరవృత్తాంతమును దెలిసికొనుటకై అచటికేగి జరిగిన వృత్తాంతమంతయు దెలిసికొనివచ్చితినిగదా అందుచేతనీతనిసమీపించెదను (అనినడచుచున్నాఁడు)

మహే—(నారదునిచూచిబృహస్పతితో) అదుగో వీణావిశారదుండగు నారదఋషీశ్వరుండే యిటువచ్చుచున్నాఁడు వారికిఁబీఠము వేయబడుగాక.

బృహ—(పీఠము వేయుచున్నాఁడు) నారదుఁడువసించుచున్నాఁడు

మహే—(లేచిదోసిలియొగ్గి) మహాత్మా దేవరకోరిక స్వాగతమో యస్వాగతమో శెలవీయగోరుచుంటిని.

నార—మొదటినుండి యంతయుజెప్పుచుంటి నవధరింపుము.

మహేం—అవహితుఁడనై యున్నాను.

నార—అట్లమరకార్యసిద్ధినిగురించి స్థాణ్వాశ్రమమున కరుగుచున్న యలరువిల్తుని యనంతరవృత్తాంతమును దెలసికొనుతలంపున మీయాజ్ఞానుసారముగా దిరస్కరిణీవిద్యచే వెంటనంటితిని

మహే—తరువాత తరువాత

నార—రతివసంతులతో కంతుడు స్థాణ్వాశ్రమము జేరి వసంతు

నిట్లని యెను

మహే—ఎట్లని

నార—మిత్రుడా సీవీహిమవన్నగ ప్రాంత కాంతారములందు విజృంభింపుమని

మహేం— అతడేమని యెను

నార—అటుల నేయసి తన ప్రభావ మాహిమాచల వనంబుల విజృంభింప జేసెను

మహేం—తరువాత తరువాత

నార—అందుచే

ఉ కేతకిబూచెన ల్దెసలఁ గెంజిగురెత్తెను పొన్న బృందమొం
తోతమకంబునన్బికవధూతతిగూయగ సాగె భృంగముల్
బ్రీతిమరందపానమునుఁ బెంపు కలిర్పగ జేసినయ్యెడన్
బ్రోతలు సేయసాగెముద మొప్పహిమాచలభూములంతటన్

మహేం—తరువాత తరువాత

నార— తే. గీ. ప్రేమమీరఁగ కోయిలల్బాము లొనగు
తేనెమామిడితలిరుల తేనెగ్రోలి
మనసుహరియించు పంచమధ్వనుల చేత
పచ్చవిలుకాని గరువంబు హెచ్చజేసె.

మహేం—తరువాత తరువాత

నార—

మ. అలరెన్ దాల్చె చివుళ్ళమామిడిసఖీయాశ్లేషముల్వీడియున్
నలినాక్షీపదతాడనంబెడలిచయ్యన్ బూచెఁ గేళిత
త్కాలగానమ్మున్మదారంగిమోరటలు మొగ్గల్ దాలిచెన్ కేసరాల్
లలనల్ కామము హెచ్చఁ గల్లుమియకుండఁ బల్లవించెన్వెసన్.

మహేం — తరువాత తరువాత

నార —

మ. చిగురుల్దాల్చె ద్రుమంబులన్నియును బూచెన్ మల్లికా
వ్రాతముల్
శిగలైతో చెనుమాలతీతతికి రాజీవాకరోద్యానము
ల్తిగులన్ తోపణమొప్పఁ బుష్పరసమున్ పెంపొప్పెని ర్మోఘ
గగనంబెల్లనునొప్పియుండెసురలోకాధీశ దేవేశ్వరా. మై

మహేం — తరువాత తరువాత

నార — వేమేల

ఉ. ఏమితుణక్షణంబువచియుంచెద నావనమందునాఁడుని
ష్కామనుతైనవానులును కంజదళాక్షులయందు లెస్సగా
కాముకులయ్యె భామినులు కామినులై యెవరున్న వారితో
ప్రేమనుగూడసాగె జగమెల్లమునింగెను మోహవారధిన్.

మహేం — ఈప్రకారమమ్మాధవుని మహిమసర్వజగంబుల నొప్పి
యుండ ప్రద్యుమ్నుఁడేమిచేసెను

నార — ఆప్రద్యుమ్నుడున్ను రతివసంతులు తన వెంటరానున్న
తద్దేవదారుఖండమంటపమునందు తమశ్శుచర్మముపరచిన చ

లువ రాలయురుస్సుపై కూరుచుండి నిర్మలచిత్తుండై తపమాచరించుచున్న గంభీరస్వరూపుండగు యాఖండపరశుని గనుంగొనియెను

మహేం—తరువాత తరువాత

నార—పిమ్మటాయగ్గికంటియు జ్ఞాననేత్రముచే జ్ఞానస్వరూపుడగుతన్నుతా సాక్షాత్కరించుకొని పద్మాసనంబువదలి తపంబు చాలించెను

మహేం—తరువాత తరువాత.

నార—కందర్పుడును యిందుమౌళిసందర్శనమున కరతలము నుండి విల్లుజారిపడుటయు అటుపిమ్మట జరుపదగినపని జరుపజాలక కిమ్మిర్మరపుబొమ్మవలె నొక్కక్షణమూరకుండెను.

మహేం—తరువాత తరువాత

నార—

మ. హరునర్చించుటకై కృతాభరణయైయద్రి పుత్రజాగౌరిబం
గరుపుష్పమ్ములపళ్ళెరమ్ముగొనిబంగారంపురంగారుదు
వ్వలువస్దాల్చిమహేశుడున్నకడకున్వచ్చెన్గడున్భక్తితో
వరశృంగారసఖియొయారముపుడేత్రిబత్యాకుమైనట్లుగన్.

మహేం—తరువాత తరువాత

నార—తరువాత నాపుష్పబాణుడు పట్టుదొరకినవానివలె నిట్టూర్పునిగిడ్చి లేచి దృష్టికెదురుగాకుండ యదనుకొరకెదురుచూచుచుపొంచికూరుచుండెను.

మహేం—తరువాత తరువాత

నార—అంతట నామంచుమలపట్టియుఁ దనయష్టాంగములు నేలతాకునట్లుల నాయష్టమూర్తికి సాష్టాంగ దండప్రణామంబొనరించెను

మహేం—తరువాత తరువాత

నార—ఆకాలకంధరుడాగౌరి ననురూపవరుని చేపట్టుమనిదీవించెను.

మహేం—తరువాత తరువాత

నార—పిమ్మట నాకుసుమశరు డిదియేసమయమని సమ్మోహనాస్త్రము వింటదొడిగెను.

మహేం—తరువాత తరువాత

నార—అంతట నాచంద్రశేఖరుడు కుసుమశరశరభాధితుడై తన నర్చించుట కెట్టయెదుట నిలుచున్న గిరిజాననమొక్కింతకాలముజూచెను.

మహేం--తరువాత తరువాత

నార--అట్టియెడనప్పార్వతియు శరీరము పులకాంకురితమై యేమియుదోచక నాతనిచెంగట నిలిచెను

మహేం--తరువాత తరువాత

నార--అంతనాభూతేశుడున్న మనోవికారము తపోబలముచే నిరోధించి తత్కారణమరయఁగోరి నలుదెసలబరికించి

మ. కనియెన్ రుద్రుడు చంచరీకగుణమాకర్ణాంతము న్లాగి మో
హనపత్త్రంబును వింటనున్ దొడగి ప్రత్యాలీఢపాదంబునన్
ఘనపూర్వాంగము వంచి ముందుకు భుజాగర్వంబు దీపింపగా
దనమేను న్గురి శేశి యేయుటకుఁ బొంతన్నిల్చుపుష్పాస్త్రునిన్.

మహేం--(భయముతో) అవశిష్టముగూడ శెలవిండు.

నార--అంత నారుద్రుని ఫాలలోచనమునుండి జగన్మండలంబంతయు నొక్కత్రుటిలో భస్మీపటలము శేయజాలిన ప్రళయకాలానలమువలె జ్వాలావళియనెడు జటలుగల యగ్ని విజృంభించి బయలువెడలెను.

మహేం--(గద్గదస్వరముతో) యింకమీద నేమి చెప్పెదురో కదా

నార--అంతట హరుని నేత్రాగ్నికి మారుడు బురోడాశమయ్యెను

మహేం--హా భువనరమణీయ (అని మూర్ఛిల్లుచున్నాడు)

నార--దేవ ఊరడిల్లుమూరడిల్లుము (అని ఊరడించుచున్నాడు)

మహేం--(మూర్ఛదేరి) దుఃఖముతో హా త్రిలోకసుందరా హా రుక్మిణీవరకుమారా హా విరహిణీరమణీమణీవిహారా హా పంచశరా పురందరుని నిమిత్తము ప్రాణములను గోలుపోయితివా నీవు నిర్జరకార్యము నెరవేర్చి మమ్మానందింపజేతువని కొండంతయాసతో నుంటిమిగాని యిట్లు కాలమరణము నొందుదువని కలనైన దలంచనైతిని అయ్యో మదనా యికనే నేమి శేయుదును. (అని కన్నీరు విడచుచున్నాడు)

బృహ--దేవా విచారింపకుము కావలచినది కాకమానదు.

మహేం--(కన్నీరుదుడుచుకొని) సతియగురతి యేమిచేసినది

నార--ఆమెయు మూర్ఛాక్రాంతురాలైనది

మహేం--మిత్రుండగువసంతుడేమిచేసెను

నార--ఆతడును మూర్ఛవడియెను

మహేం--అట్లుమోహవశులగు వారిరువురు పిమ్మటనేమిచేసిరి.

నార--సతియగురతియునుం దనకన్నుమున్నారడిల్లినమాధవుండు తన్నూరడింప నెట్టకేల్లో చైతన్యమునొంది కరంబులు శిరంబున మోదుకొనుచు నశ్రుసలిలధారాపరిషిక్తవదనయై యెట్టయెదుట బరుషపవనవికీర్యమాణ పాంసుపటలమై భసితమయమై పూర్వాకారముతోనున్న మగనిమేను బిగ్గగకౌగలించుకొని

తే.గీ. హామనోనాథహానాథవిమలచరిత
విబుధతతికార్యమును నెరవేర్పబూని
హరునిఫాలాగ్నియందునహతుడవైతె
యక్కటాయెంతనిర్దయుండౌనుభవుడు.

మరియు

సీ. కర్కశపాషాణకంటకావృతభూతలంబిదిపుష్పతలంబెనీకు
కంటకవృక్షసంకలితఘోరవనంబు నవనవోద్యానవనంబెనీకు
వ్యాఘ్రాదిక్రూరసత్వావాసమైనపర్వతములెభర్మహర్మ్యములెనీకు
భేరుండఘనఘూకభీకరారావముల్ రమణీయతూర్యనాదములెనీకు
అఖిలభాగ్యంబులనుబాసిసుఖమురోసి। సతినిచిరకాలమిత్రువసంతుబాసి
హరునిఫాలాగ్నియందునహతుడవైతె।అక్కటాయెంతనిర్దయుండౌనుభవుడు

అనివిలపించెను

మహేం -తరువాత తరువాత

నార--పిమ్మట హానాధా హానాధా యనివిలపించుచున్న రతి
నాకాశవాణియిట్లనియోదార్చెను

తే.గీ. పువ్వుబోడిరో దుఃఖింపబోకుమింక
నెవడువిధియాజ్ఞదాటునీయవనిలోన
మరలజనియించునీమనోహరుడుధరణి
శంకరుడుగౌరి పెండ్లాడుసమయమందు
నచటికేవేగినుతియించు హరునినబల

మహేం--(సంతోషముతో)

తే గీ. మొట్టమొదటనునాకోర్కె మోసమయ్యె
తుదకుఫలియింపసిద్ధించెతోరముగను
మొదటకార్చిచ్చు చేకాలిపిదపకారు
మబ్బుతడుపంగచిగురెత్తుద్రుమానుకరణి.

బృహ--దేవా ఆకాశవాణి సత్యమయినదియే యెద్విధముచేత
నైన కాముడు పునర్జన్మమునొందగలడు

మహేం--అనంతర మేమిజరిగినది

నార--సమానదుఃఖితుడైన మాధవుడు రతి నతికష్టముమీద
నూరడించి మెల్లమెల్లగతనయిల్లుచేర్చెను

మహేం--అట్లుకందర్పుని కథావశేషునిగానొనర్చిన కాలకంధ
రుండేమయ్యెను

నార--స్త్రీసమీపమునుత్యజించు విచ్ఛిన్నా నా ప్రమథాధిపుం
డు ప్రమధగణ సమేతుండై కైలాసమున కేగెను

మహేం--పార్వతియేమిచేసినది

నార--ఆమెయుమూర్ఛితురాలైనది

మహేం--పిమ్మట నేమిజరిగినది

నార--తే గీ. అంతహిమవానుడరుదెంచి యటులమూర్ఛ
గాంచి కాస్యపివడియున్న కన్న కూతు
గారినోదార్చినిల బెట్టికరము వట్టి
మెల్ల మెల్లగ నడపించియిల్లు శేర్చె.

మహేం--(లేచిదోసిలియొగ్గి) మహాత్మా వినతగినది విన్నాను
యికమీాద మీారెందరిగెదరు.

నార--దేవాయీావృత్తాంతమును మరలపద్మసంభవునకు విన్న
వింపఁబోయెదను (అనినిష్క్రమించుచున్నాడు)

(అంతటరంభ ప్రవేశించుచున్నది)

రంభ--(తనలో) కుబేరనందనుండగు నలకూబరుని సదనము
నుండి వచ్చుచునేనోపథి ప్రస్థపురంబునందు విన్న నృత్తాంత
ముస్వామియగు మహేంద్రునకువిన్న వించెదను (అనిసమీాప
మునకుబోయి) స్వామికి జయమగుంగాక.

మహేం--రంభా యెందుండివచ్చుచున్నావు

రంభ--నలకూబరునిభవనమునుండి

మహేం--అచ్చటివృత్తాంతము లేమి

రంభ--కాలకంఠుని ఫాలానలజ్వాలలచే కందర్పుడు కథావశే
షుడయ్యెనని అందరును జెప్పుకొనుచున్నారు యిదియునుం
గాక ఆయోషధిప్రస్థపురమున యింకొక విశేషముకూడ
కలదు.

మహేం--ఆయింకొకవిశేషమేమి

రంభ--మదనదహనముచేత హతమనోరథయగు గిరిజ హరుసే
వరునిగా నిచ్ఛగించి కఠినతపంబుచే తనకోర్కెనెరవేర్చు
కొనజూచుచున్నదని

మహేం--ఆవిషయమునతలిదండ్రు లేమనిరి

రంభ--తల్లియగుమేనకాదేవియిట్లని చెప్పినది ఎట్లనిన

తే గీ. నిద్రహారంబులెడబాసినీవుకఠిన
తపము శేయంగజాలవుతనయజాల
కష్టమయినట్టిపనితలపెట్టితీవు
దుఃఖకారణంబనియిదినాకుదోచుచుండె.

మహేం—తండ్రి యేమనియెను

రంభ—అందులకతఁడనుమతించెను

మహేం—రంభామంచివార్త చెప్పితివే నీపనిమీదనీవుబొమ్ము

రంభ—చిత్తము (అనినిష్క్రమించుచున్నది)

(తెరలోవైతాళికులు)

తే.గీ. కమలములువిన్నఁబోవగ కాలతిమిర
మవనిభాగంబుగప్పటకై రహింప

సంజ కెంజాయపశ్చిమాశను వెలుంగ
భానుఁడపరాంబునిధి జేరఁబారెనకట (మరల తెరలో)

తే.గీ. కడిమిమం దేభదైత్యులగసిమసంగి
రక్తసిక్తాంగుఁడైసుఖాసక్తుఁడగుచు
తురగములుదప్పి తోసీడ్యజరిగెనపర
వార్నిధినినుండి బడలికవాయుకొరకు.

మహేం___(విని) అటులైన మేమును సంధ్యావందన మాచరింప
బోవుదుము.

(అందరునిష్క్రమించుచున్నారు)

ఇదితృతీయాంకము.

శ్రీరస్తు.

మహీధరాత్మజా పరిణయము

చతుర్థాంకము.

(అంతట మునివేషము ధరించి నంది ప్రవేశించుచున్నాడు)

నంది — నందీ మదనదహనము చేత హతమనోరథయగు పార్వతి నాయందే మనసు నిల్పి కృతనిశ్చయురాలై విశేషనియతిం గౌరీశిఖరమను పేరుగల తండ్రిశిఖరమునం దపమాచరించుచున్నది తపము ప్రారంభించి చిరకాలమైనది అందుచేత నీవు ముని వేషము ధరించుకొని యచటికేగి యామె ప్రియసఖులగు జయావిజయలవలన యామెనియమమెట్టిదో యభిలాషబంధమెట్టిదో దెలిసికొనిరమ్మని పరమేశ్వరుని చే నాజ్ఞాపింపబడితిని గదా అందుచేత స్వామికార్యమును నిర్వర్తించెదను (అని ముందుకు నడచి విమర్శించి) ఆహా స్త్రీల మనస్సులు ప్రకృతికఠినములు గదా సందేహమేమి.

సీ. పదియారుకళలచేభాసిల్లుపూర్ణిమాసోము మోమును బోలు మోముగల్గి
దరిశనపూబోలి మెరయు మెత్తని మేను కమలసమాన నేత్రములుగల్గి
భ్రమరపక్షంబులపరిభవింపగజాలి కొమరారుచున్నట్టికురులుగల్గి
దనరుచున్నట్టియీ చెలివనములందు। స్థిరమనంబున మౌనులు శేయునట్టి
కఠినతపమును శేయకై గడగి నేడు। సందియంబంత లేక దాసాహసించె.

మఱియు

తే. గీ. అతుల పేశలపర్యంకమందు మున్ను
పండుకొనునీ పెపవళించువట్టినేల
చారుదుస్వల్యాగ్రటిడీచపలనేత్ర
కఠినవల్కలనివ్వడు గట్టుచుండె.

ఇంకను

తే. గీ. చారుచందనజలములజల్లనైన
లలితసౌధాంతరంబులమెలగునీమె
నెరవుచున్న ఔదపమువిని ర్మలముగ
గడుశెగలెగయుపంచాగ్ని నడుమయందు

(అనికొంచెము ముందుకు నడుచుచున్నాడు)

(అంతట జయావిజయలు కుసుమాపచయము శేయుచు ప్రవేశించుచున్నారు)

జయ—(పూలుకోయుటమాని) విజయా తపోనియమమందు కృతనిశ్చయురాలగు పార్వతిమనోరథ మెప్పుడు ఫలించునో

విజయ—కామునికథావశేషునిగా నొనర్చిన కాలకంధరుని హృదయ మెప్పుడు కరుగునో అప్పుడు

(అనియిద్దరుపుష్పములు కోయుచున్నారు)

నంది—(ముందుకుచూచి) ఆమెనెచ్చెలులగు జయావిజయలు వీరలేయైయుండవచ్చును అయినను సమీపించి తెలిసికొని యెదను (అనినడచుచున్నాడు)

జయ—విజయా నాపూలగరిడియనిండినది నీదెంతవరకునిండినదే

విజయ—(పూలసెజ్జజూచి) నాపూలసెజ్జయునగము పైనిండినది కొదువకూడానిండింపగలను (అనిపుష్పకరండమును పూలతోనింపుచున్నది)

నంది—(సమీపించి) నారీమణులకుజయమగుగాక

యిద్దరు—మహాత్మావందనము (అనినమస్కరించుచున్నారు)

నంది—కాంతామణులారా మీకుస్వాగతము కళ్యాణులారా మీరెవ్వరు యెందునిమిత్తమీపుష్పములగోయుచున్నారు.

యిద్దరు—మహాత్మా సకలాచలకులచక్రవర్తియగు హిమవానునికుమారిరైన పార్వతి ప్రియసఖులము జయావిజయలను వారము ఆమెతపోనియమమందుంటచే దేవపూజానిమిత్తమీ పుష్పములుగోయుచున్నారము.

నంది—ఆమెకుతపమెందుకు

జయ—అనురూపవరునిపొందుటకొరకు

నంది—ఆయనురూపవరుడెవ్వడు

జయ— తే గీ ఆదిమధ్యాంతరహితుడటంచు వేద
వాక్కులెవ్వనిదెల్పునోనిక్కముగను
ఈశ్వరాహ్వయమునుదానుఎల్లయెడల
యెవడువహియించియుండెనాయిందుధరుని.

మాప్రియసఖి పతిగానభిలషించి మహేంద్రప్రముఖులగు దిక్పాలురననమానించి తపముచేయుచున్నది.

నంది—దుర్లభవస్తుప్రార్థనానిబంధనముగలదియు సందిగ్ధఫలము గలదియునగు నీతపమెందులకు దేవతలలో నెవనినో నొక యనురూపవరుని గ్రహింపవచ్చును ఖండపరశుడన్ననో కోర్కెలుజయించినవారిలోనగ్రేసరుడు అందుచేత ప్రియసఖులగు మీరామెకు హితోపదేశము చేయుడు.

జయ—మహాత్మా మా ప్రియసఖి పరమేశ్వరునే పతిగాబడయుదును అటుగాకున్న కఠినతపశ్చరణ చేయుచు యీశిఖరముననే విలీనురాలనగుదునని తపోనియమ ప్రారంభమందు కృతనిశ్చయురాలయినది.

నంది--(తనలో) వినవలసినదివిన్నాను యింకనీవృత్తాంతము నీలలోహితునకు విన్నవింపబోయెదను (ప్రకాశముగా) వారీమణులారా నేబోవుచుంటిని

(అనినిష్క్రమించుచున్నాడు)

యిద్దరు—మేముప్రియసఖికి పూజాపుష్పము దీసికొనిపోవుచున్నాము (అనియిరువురునిష్క్రమించుచున్నారు)

(ఇది మిశ్రవిష్కంభము)

(అంతటనైష్ఠికునివేషముతో శంకరుడు ప్రవేశించుచున్నాడు)

శంక—(తనశరీరముచూచుకొనితనలో) యీవేషముపార్వతిని వంచించుటకు తగినదే అవును అదియట్లే

చం. వలమగుకజ్జహస్తమునవన్నెదొరంగుమెకంపుతోలునిం
పలరగమూపునన్ శిరమునందునపెంజడలున్ విభూతిరే

ఖలు మొగమందు ముంజెయిని కాంతివిశాలపునకుమూలద
ర్ఛలదగ గూర్చియుంగరము భాసిలుచుండెడు కర్ణమందునన్॥

(ఆలోచించి తలపంకించి)

మ. ననవిల్తుండటు మోహనాస్త్రమును పింటన్ గూర్ప సాపత్రపా
ననమై చెక్కులు సుందహాసరుచులన్ భాసిల్లగా జూపుల
జ్జనునిట్టట్టదురన్ గ గుర్పొడువగా సర్వాంగమే క్రొత్తరూ
పును గొన్నట్టులనిల్చె నయ్యాది యొసిస్ట్రన్ దోచు నా నెమ్మదిన్.

అందుచేత కఠినతపశ్చరణచే విశేషతప్తురాలగు నీమెను నే
నిప్పుడే ననుగ్రహించెదను నామెప్రియసఖులవలన యీమె
భావబంధము తెలిసికొని నందినాకు చెప్పుటచే నీమెకెగ్గొన
రించు వానివలె మారువేషముతో నటించెదను

(అనివినయముతో నడచి విమర్శించుచున్నాడు)

(అంతట జయా విజయలు సేవించుచుండ తపస్సు జేయు
చున్న పార్వతి ప్రవేశించుచున్నది)

పార్వతి—(సంతోషముతో) సఖులారా జయావిజయలారా

తే. గీ. అనిలవశమున పత్రిమల్లాడు భంగి
అదరుచున్నయది డెమకన్నధికముగను
మందభాగ్యురాలనగు నేబొందనున్న
దేమిశుభమొకో తెలియదు యిందువలన.

జయ—శుభవతీ పార్వతీ స్త్రీలకెడమకన్నదరుటయు పురుషు
లకు కుడికన్నదరుటయు శుభసూచకములని పౌరాణికులు

జెప్పుచుందురు అంతకు చేతనట్లు నిష్కారుణత్వంబున మదన
దహనమొనరించిన యాయిందుమౌళి యే మునిముఖమున
నోవచ్చినిన్ననుగ్రహింపగలడని యీశకునమువల్ల దెలియ
వచ్చుచున్నది.

పార్వ—ప్రియసఖివచనముసత్యమగుగాక

విజయ—చెలియగుజయ నిజముచెప్పినది

శంక—(పార్వతినిజూచి) ఆహా

క౦. ఇచ్చెలికోమలదేహం
బెచ్చట దారుణమగుతపమెచ్చట సెగలన్
వచ్చెడుగ్రీష్మంబెచ్చట
యెచ్చటసుదతీలలామమెసనూహింపన్.

అహహా యికోమలాంగి నన్నుద్దేశించి యెంతగడపః క్లేశ
మనుభవించుచున్నది.

జయ—(శంకరునిజూచి) సఖి పార్వతీ మూర్తీభవించిన బ్ర
హ్మచర్యమువలె నొకలేప్రాయంపు పురుషుండిటుమొగమై
వచ్చుచున్నాడు

పార్వ—అతిథులైవచ్చిన మహర్షులకు మీాకు పూజసేయదగు
ను నేనెప్పటివలె నియమ మాచరించెదను (అనితపమా
చరించుచున్నది)

శంక —(పార్వతినిజూచితనలో)

తే.గీ సకియమద్వేర వేకనిజాలడస్సి
చెన్నువహియించునిదెనారచిరగట్టి

లేతసంధ్యవు కెంజాయలీయుమగుచు
అలరుచున్న దిపద్మారికి శనువ్రాలి.

(అని సమీపమునకుబోయి ప్రకాశముగా) సఖీమణులకు జయమగుగాక

జయవిజయలు—మహాత్మా యింనువశింపుడు (అనిపీఠము వేయుచున్నారు)

శంక—(కూర్చుని మార్గాయాసము నభినయించుచున్నాడు)

జయ,విజయులు—(బ్రహ్మచారికి వీవనలు విసరుచున్నారు)

పార్వతి—(చెలికత్తెలనుజూచుచున్నది)

శంక—(చేయెత్తి) సఖులారా అనన్యసామాన్యమగు మీసౌజన్యముచేతనే మాయాయాసము సంపూర్ణముగా నపనయించబడినది

జయ,విజయలు—(విస్మయముతో) మహాపురుషు లెందుండి వచ్చుచున్నారు

శంక—యిపుడు కైలాసమునుండివచ్చుచున్నాను

జయ—అటులైన అర్ఘ్యమును గ్రహింతురుగాక (అనిఅర్ఘ్యమునిచ్చుచున్నది)

శంక—(అర్ఘ్యమునుగ్రహించి) కళ్యాణులారా మిమ్మొకమాటడుగనభిలషించుచున్నాను

జయ—మహాపురుషులడుగుదురుగాక

శంక—(పార్వతినిప్రవేలితోజూపుచు) ఈమెవ్వరు మీరెవ్వరు

జయ—మహాత్మా ఆమెసకలాచలకులచక్రవర్తియగు హిమవానుని కూతురు పార్వతియనుపేరుగలది మేమామెకు ప్రియసఖులము జయా విజయలనువారము

శంక—(ఆశ్చర్యముతో) ఆ యేమీ యీమె సకలాచలకులచక్రవర్తియగుహిమవానుని కుమారియా

తే గీ అట్టిమహారాజుకడుపునబుట్టియిటుల
ఆకులలములభక్షించియడవులందు
స్థిరమనంబునవహానులు సేయనట్టి
కఠినతపమును సేయుటేకతముసఖియ.

జయ—అనురూపవరునిపొందుటకు చేయుచున్నది

శంక—అనురూపవరునకై తపముగూడ సేయవలసివచ్చినదా అయిననీముజ్జగంబులలో నీమెకోరతగినవాడెవ్వఁడు

జయ--ఉన్నాడొక మహాపురుషుడు

శంక--తనరూపు రేఖావిలాసములు జూచుకొని యంతగర్వించిన యాకఠినచిత్తుడెవడు.

జయ—మహాత్మా వినుండు

తే గీ ఆత్మమధ్యాంతరహితుడటంచుధరణి
నెవని బ్రాహ్మిన్మ్హలన్నియు నెరుక సేయు
నీశ్వరాభిఖ్యయునుదా నెల్లకడల
నెవడువహియించియుండెనాయిందుధరుని.

పతిగానభిలషించినదై మాప్రియసఖితపము నెరపుచున్నది

శంక—(పార్వతితో)కళ్యాణీ యిదినిజమేనా

పార్వ—(మౌనమువిడచి) మహాత్మా సఖులచేత నెట్లుచెప్పబడిన దో అట్లేనామనోరధమును.

శంక—(తనలో) యిప్పుడునన్ను నేనిందించుకొని యీమెమ నస్థైర్యమును బరీక్షించెదను (అనిప్రకాశముగాచప్పట్లుకొట్టి

చ. బసకుస్మశానమాతనికిపామువిభూషణమెప్డుభిక్షువై
మసలుటవృత్తివృద్ధవృషభంబుహయంబుదిశాళివస్త్రము
ల్వసుమతిలోన యిట్టివడమంగళచిహ్నలదాల్చునంచుస
ర్వసుజనులెంతురాపురుషుపైభ్రమజెందితివేమిచెప్పదుర్.

మరియు

తే.గీ సర్వపర్వతకులమేలు చక్రవర్తి
యగుహిమాచలకులరత్న మీవుయెచట
యెల్లపుడుదాల్చుపులిత్తోలువల్లకాటి
యంనువసియించుభవుడేడనబలసెపుమ.

అదియునుంగాక

ఉ. ఎన్నడుపన్నగంబనగనేమొయెరుంగవునీవువానినిర్
పన్నగపెంకిలాడిననుబట్టవలెర్ జెయివానిచేతినిర్
పన్నగమొక్కటున్నదదిపాపపుజంతువుయేమిసేయునో
ఎన్నగబాలవీవపుడుయెట్లుచరింతువుజెప్పుమియ్యెడర్.

పార్వ—(చెవులుమూసికొని తనలో)అక్కటా యీమునిప్రవ రుడు కర్ణకఠోరవాక్యములచే యీపరమేశ్వరుని నిందించి

నామనస్సునెంతయు నొవ్వజేయుచున్నాడు (అనిప్రకాశముగా శంకరునితో) అవియన్నియు మీకేల మీతలంపున మీరుగుజరింపరాదా.

శంక——సుందరి నీవీవిధమున మనసునందునుదృఢపరచుకొనిన పక్షమున

తే గీ. ఇంకసరసిజనేత్రయీయిందుధరుని
వరునిగానీవుబడయంగవచ్చుజుమ్మి
శత్రులైనట్టిరాహువువక్త్రమున
జొరబడాచంద్రరేఖనుజూచురీతి.

పార్వ——(ముఖవైవర్ణ్యమునిరూపించి)

తే. గీ. ఆదిపూరుషుండంచునిత్యయువయుంచు
నెవనిప్రామిన్కులన్నియునెరుకసేయు
నామహాత్మునినిందనమాచరించు
నీదునాలుకవ్రక్కలైపోదదేమి.

(అనిసఖులతో)

సఖులారా మహాపురుషనిందఁజేయువారికన్న వినినవారికె క్కుడుదోసంబుగల్గును ఇతడుబ్రాహ్మడు చేయునదినిరంకుశ మగుమహాపురుషనింద కావునమనమిచ్చోటుబాసి వేరొక తావునకుఁ బోదమురండు (అనిసఖులతో మరయొకచోటికి బోవనభినయించుచున్నది)

శంక——(నిజరూపమునుదాల్చి)

తే.గీ. సఖియనీదగు సౌఖ్యంబుసరసముగన
భాగ్యపురుషుఁడు దా నెటుబడయ నేర్చు
నీకు జేదోడు నెరపెడి నేర్పుగల్గు
దాసజనునై తినూ వెనీతపము మెచ్చి.

(అని పార్వతి చేయి పట్టుకొనుచున్నాడు)

జయ—పుణ్యవశమున పరమేశ్వరుఁడు సన్నిహితుడయ్యె నిది మాకత్యానంద మత్యానందము.

విజయ—(దోసిలియొగ్గి) మహాత్మా సకలాచలకుల చక్రవర్తియు నీమెతండ్రియునగు హిమవానుని గృహంబున జరుగు వివాహకార్యము నకరుదెంచి యీమెనుగ్రహింపవలయునని మేము వేడుకొనుచున్నారము మాముద్దు సెల్లింపవలయును

శంక—(వినుగుతో తనలో) ఇంక నే నెట్లు మొసలగలను (ప్రకాశముగా) మంచిదిలోకాచారమును దాటకూడదుగదా.

విజయ—అయిదుదినములలో వివాహ మెట్లగునో అట్లుజాగ్రత పెట్టుడు

శంక—అయిదుదినములలో అనుము అదియుక్తమే

తే.గీ ఉవిద నెడబాసియుంటలో నొక్కక్షణమె
యగుచునున్న దికల్పసహస్రకోటి
కొన్ని నాళ్ళలో జరుగంగనున్న దీని
నెట్లుసహియింపనోపు నాహృదయమకట.

విజయ—వివాహమంగళవస్తుసంపాదనమునకు బోవనభిలషిం

చుచున్నారము.

శంకర — మంచిది అటులనేచేయుడు మేమును పరిణయకార్య మునకు వసిష్ఠాదిసప్తరుషుల నంపప్రయత్నించెదము.

(అనినిష్క్రమించుచున్నాడు)

(అందరును నిష్క్రమించుచున్నారు)

ఇది చతుర్థాంకము.

శ్రీరస్తు.

మహీధరాత్మజా పరిణయము

పంచమాంకము.

ఓషధీప్రస్థపురము.

(అంతట శిలాధరుడు ప్రవేశించుచున్నాడు)

శిలా—(తనలో) శిలాధరా భగవంతుండగు కాలకంధరుని చే నంపబడి అరుంధతీ సమేతులై వసిష్ఠాదిసత్పురుషులు నిన్న టిదినంబే వచ్చిలబ్ధవరమైన వత్సకేదినము వివాహమంగళ యోగ్యమని నిర్ణయించిరి అందుచేతనీవు పురమలంకరింపజే యుమని స్వామియగు హిమవానునిచే నాజ్ఞాపింపబడితినిగ దా అందుచేతస్వామి నియోగము నెరవేర్చుదను (అనిముం దుకునడచి చేయెత్తి) ఓపౌరులారా.

చం. అరుణరసాలపల్లవములందమెలర్పగద్వారశాఖల
న్విరివిగగట్టరేగగనవీధిసిమిం చెడుకేతనంబులె
త్తరెగడుజల్లిపుష్పములత్రచ్చరెగంధముంవీధులన్గిరీ
శ్వరునితనూజకిత్తరివివాహమహోత్సవమయ్యెడుక్ దరక్.

(అనిఆకసమువంకజూచి) ఆ ఏమనుచున్నారు మీరు చెప్ప కపూర్వమే నగరమంతయు మాచేతద్విగుణముగా రచియిం పబడినదనియా (అనిపురమంతటన్గలయజూచి) అదిగోపుర

మంతయు పౌరులచేత మాయాజ్ఞకుబూర్వమే నినుమడిగ రచియింపబడినదని అందుచేత నీపురాలంకారమును స్వామికి విన్నవింపబోయెదను (అనినిష్క్రమించుచున్నాడు)

(అంతట హిమవంతుడు వివాహమంటపమున ప్రవేశించుచున్నాడు)

హిమ — ఉ. ఆగసినాడ నారదునియప్పటిసూచన నేడుశూలినా
కూరిమియల్లుడౌటము నెకోరితి నెమ్మనమందు ప్రేమ నే
కోరినయట్లెనాకిపుడు ఘోరతపంబొనరింపగౌరి చే
కూరెమనంతరాయములుకూడగ తిం చెనదృష్టవంతుడన్.

(అంతటశిలాధరుడు ప్రవేశించుచున్నాడు)

శిలా — (దగ్గరకునచ్చి) స్వామికిజయమగుగాక

హిమ — శిలాధరా పురమలంకరింప జేసితివా

శిలా — ఈయుత్సవము స్వకీయమని ప్రత్యేకముగా పౌరులెంచుకొనుచుండ పురాలంకారమెట్లుతక్కువగును మనయాజ్ఞకుపూర్వమే పౌరులచేత నినుమడిగా జేయబడినది.

హిమ — శిలాధరా పార్వతీపరిణయమును జూచుటకై సర్వపర్వతకులం బేతెంచినదా.

శిలా — దేవా కైలాసగిరితక్క సకలాచల కులంబునువచ్చినది

హిమ — కైలాసగిరి రాకయుండుటకుకతంబెయ్యది

శిలా — అతడు పెండ్లికొమరునివైపున కావున వారితోవచ్చుచున్నాడు.

హిమ——వధూగణముతో గూడ విశ్వావసు ప్రభృతులగు గంధర్వులును అమరులతో గూడ నచ్చరలును విచ్చేసిరా

శిలా——అందరువచ్చియున్నారు.

హిమ——అట్లయిన నీవంతిపురమున కేగి వచ్చినయచ్చరుల చేత వత్సయగు పార్వతికి దగ్గరనుండి నలంకరింపజేయుమనియు ఆయలంకారప్రకారము మరలరుదెంచి నాకుంజెప్పుమని కులవృద్ధయగు కౌశికతో జెప్పుము మఱియు గౌరీకల్యాణముదర్శించవచ్చిన వారందరికిని పెండ్లికొమారునితోవచ్చినవారికిని మనవైపునవచ్చినవారికిని సత్కారమొనరించుటకు సకలలోకవస్తు సంభారములను సిద్ధముచేయించవలయునని మంత్రియగు జయశీలునితో జెప్పుము

శిలా--చిత్తము (అనినిష్క్రమించుచున్నాడు)

(అంతటనారదుడు ప్రవేశించుచున్నాడు)

నార--చం. వెనుకొకసారినేను దలపెట్టిననిర్జరకార్యమిప్పుడే
ఘనతరయంతరాయములగాసియొనర్చివిచిత్రవైఖరి
న్దనరెఫలింపసిద్ధమగుతద్దయుభూధరరాట్కుమారితా
నొనరగనెండవానలకునోరిచి జేయతపంబు నెంతయున్.

(అనికొంచెము ముందుకునడచి) అడుగో హిమవంతుడు వివాహమంటపమున గూర్చున్నాడు అతనిసమీపించెదను (అనిహిమవంతుని సమీపించుచున్నాడు)

హిమ--(నారదునిచూచిలేచి) నారదమునీంద్రా అభివాదన మొనరించుచున్నవాడ.

నార--గిరీంద్రాసీకు స్వాగతము మహేశ్వరుని యల్లునిగాబడసి తివా

హిమ--మహాత్మా యిదితమరు నాటినబీజమునకు ఫలమే (అనిపీఠ మునుజూపి) యిందువసింపుడు.

నార--మంచిది (అనిఅట్లుచేయుచున్నాడు)

(అంతట కౌశికిప్రవేశించి కూర్చొనుచున్నది)

హిమ--అమ్మా వత్సయలంకరింపబడినదా

కౌశి--వినుము

చం. పరిమళయుక్తమైతనరుభాసురతైలముదెచ్చిప్రేమన
చ్చరలునసంబరాళులుమసన్నుతిగాంచినయట్టివస్త్రమిం
పలరగగట్టుకొన్నవలినాక్షిశరీరమునందుజాలరా
చిరిదగనిండువేడుకవిచిత్రముగాగమహీధరేశ్వరా.

హిమ--తరువాత తరువాత

కౌశి-- తే.గీ. రతనగద్దియమీదనురమణినునిచి
మిన్నువాకజలములచేమించుబోండ్లు
మంగళస్నాతజేసిరిమాన్యచరిత
దుములమైశుభశంఖనాదముచెలఁగా.

హిమ--తరువాత తరువాత

కౌశి--ఉ. చారునిమజ్జనంబుననెస్వచ్ఛతబొందినయాశుభాంగిక
ర్పూరపరాగపాండురత బొల్చెడుదువ్వలువల్ధరించిమై

నీరదరాజిచేగడువిసి స్థలమైదనరారునింగియా
శారదశర్వరీరమణచంద్రికలన్ ధరియించుకైవడిన్.

హిమ--తరువాత తరువాత

కౌశి-- తే.గీ. రమణిపదపంకజంబులలక్క యనెడు
లేతనీరెండపూతదలిర్చుచుండె
నీలమణినూపురంబులనెపముచేత
గ్రమ్ముకొనెనందుఝుమ్మని భ్రమరపంక్తి.

హిమ--తరువాత తరువాత

కౌశి-- తే.గీ. అమలరతనాలకటిసూత్రమంబుజాక్షి
ఘనతరనితంబసీమనుగట్టబడియె
వేల్పుటేటిలో సైకతవేదియందు
దీరిదనరారుసారసబారువోలె.

హిమ--తరువాత తరువాత

కౌశి-- తే.గీ. చందనముచేతనలరారుచెలికుచముల
సఖియలందరునక్షత్రసరముఁగట్టి
రంతసింధూరరజముఁ చేనరుణమైన
మదకరేణువుకుంభంబునందువోలె.

హిమ--తరువాత తరువాత

కౌశి--అయ్యో

తే.గీ. మిగులసొంపగురతనాలనగలవాస
మగుచునలరారుచున్న యామగువపీను

పుష్పరత్న సంతతిచేతబొలుపువిగాదు
శంఖనిధినించుకేనియుసరకుగొనదు.

హిమ--తరువాత తరువాత

కాశి-- తే.గీ. వనజదళనేత్రకర్ణపార్శ్వములయందు
మంచిముత్యాలకమ్మలమర్చబడియె
విమలముఖజలజంబుసేవింపవచ్చు
చంద్రమండలద్వితయంబుచందమునను.

హిమ--తరువాత తరువాత

కాశి--తోయజలజాక్షిసొగకందోయికపుడు
అంజనముదిద్దియొక్కింతనతివయాస్య
మందుపరిమళయుక్తమైయలరుచున్న
దివ్యకస్తూరితిలకంబుదిద్దిరనఘా.

హిమ--తరువాత తరువాత

కాశి-- తే.గీ. మడములనునంటుచున్నట్టిమగువకురులు
మృదులమందారకుసుమగర్భితమనోజ్ఞ
వేణికాబంధముగజుట్టిపెద్దప్రొద్దు
కన్నుమూయకగాంచిరికాంతలెల్ల

హిమ--తరువాత తరువాత

కాశి-- తే.గీ. భూషణములంగములకునుమురుపుదెచ్చు
ననుటలోకప్రవాదమేయగునుగాని

అరసిచూడంగ పూబోడియంగకము లె
మేనితోడవులకొకయింత మెరుపుదెచ్చె.

హిమ--ఇట్లయినవత్స మీసాన్నిధ్య విశేషంబుననె అంత లెస్స
గానలంకరింపబడినది.

(తెరలో)

మ. విలుఠత్ మందరకంద భాహతివలద్విస్తార దుగ్ధాబ్ధిగ
ర్భలసద్వీచిపరంపరార్భటులకున్ వైతండికంబై రొద
న్గలశైలేంద్రగుహాల్ప్రతిధ్వనులసంక్షోభంబునొందంగని
శ్చలనాదంబయి మ్రోగునొక్కసురనిస్సాణంబుసాటోపమై.

(అందరుతొందరతో నాలకించుచున్నారు)

(మరల తెరలో)

మ. చనుమాపార్శ్వమునన్ సురేంద్రజలజాక్షాతోడరాజెప్పుస్వ
స్తినిపద్మాసనరుద్రరుక్కులుబుషుల్దివ్యంబుగావల్కరే
చనుడీరుద్రగణంబుమున్దిశనునుత్సాహంబునన్వేగనో
యనిలావీవుముచారుమారుతముయాహ్లాదాంతరంగుండవై.

హిమ--మహతీవల్లభా దేవతల కోలాహలమువలె వినబడుచు
న్న యిదియేమి

నార--గిరీంద్రా యింద్రాది బృందారక వందిత పదారవిందుం
డై శుభవివాహవేషముధరించి నీయల్లుండైన చంద్రశేఖ
రుండిటేవచ్చుచున్నాడు యీమహాధ్వని యాతనిముందున
డచుచున్న నందీశ్వరుని ప్రోత్సాహరణధ్వని కావున నీవ
ర్ఘ్యపాణివై యామహామహు నెదుర్కొనుము.

(అంతట వివాహ వేషముధరించి శంకరుడును దేవసంఘము ను ప్రవేశించుచున్నారు)

శంక--(విష్ణుతో) మాధవా ఈయోషధీప్రస్థపుర మమరావతికన్న మిన్నయై ప్రకాశించుచున్నది.

విష్ణు--మహేంద్రునికన్న గిరీంద్రుడు తక్కువవాడా యేమి

హిమ--(అర్ఘ్యపాణియై శంకరుని సమీపించుచున్నాడు)

శంక--(చూచి) వసుంధరాధరేంద్రుండర్ఘ్యపాణియై నన్నెదుర్కొనుచున్నాడు కావున వాహనముదిగి పోయెదను (అని అట్లుచేయుచున్నాడు)

హిమ--(తనలో)

తే. గీ. ఈశ్వరాహ్వాయమును దాను నెల్లయెడల
నెవడుధరియించియుండెనాయిందుధరుని
నల్లునిగబొంద నిప్పుడీయవనిలోన
నెన్ని జేసితొమున్నె నుపున్నెములునూ.

(అనిసమీపించుచున్నాడు)

శంక-- (చూచితనలో)

తే.గీ. అతిభరంబైనచరణవిన్యాసమునను
క్షితినినిమ్నొన్నతనిబలెజేసివినయ
సరణిదనవారలకు నేర్పుకరణినదిగొ
నన్నెదుర్కొనుచున్నాడునగవిభుండు.

(అనిహిమవంతునకు ఎదురుగావచ్చుచున్నాడు)

హిమ--(శంకరునకు అర్ఘ్యమునిచ్చుచున్నాడు)

శంక--(సప్రమాణముగా నందుకొనుచున్నాడు)

హిమ--(సిగ్గుతోతలవంచుకొనుచున్నాడు)

(అల్లునిముందుంచుకొని హరి విరించి ప్రముఖులు నడచుచున్నారు)

బృహ--హిమవానుడా వివాహమంటపమెక్కడ)

హిమ--ఆచార్యా ఇక్కడిక్కడ (అనిపీఠమునుజూపును)

(అందరునుబోవుచున్నారు)

బృహ--గిరీంద్రా సుముహూర్తము సమీపించినది అందుచేత పెండ్లికూతునుదోడ్కొనిరమ్ము.

హిమ--(తెరవంకచూచి) అమ్మా ఇటు ఇటు

(అంతట జయావిజయలతో పార్వతిప్రవేశించును)

పార్వ--(తనలో) నేడేకదా నామనోరథకల్పద్రుమముఫలించును

జయ--(నవ్వుచు) చెలీపార్వతీ యింతవరకేమేము నీచెలికత్తెల మగుట.

పార్వ--(అసూయతో) ఓసీవిజయా ఇదియేమనుచున్నదే

విజ--సఖీపార్వతీ ఈపెసరసాలాప కుశలత్వము చూపుచున్నది (అనియిరువురును పార్వతితో శంకరునిసమీపించుచున్నారు)

బ్రహ్మ--(విష్ణుతో) మహాత్మా దేవతలందరు భూతగణములతో సముచితాసనంబులందు గూర్చుందురుగాక.

(అందరు అట్లు చేయుచున్నారు)

హిమ—నూనై వచ్చిన సర్వపర్వతకులము కైలాసముతో నెడమప్రక్క గూరుచుచుండుడు (కులపర్వతములట్లు చేయుచున్నవి)

బృహ—శంకరా పెండ్లికూతునితో నీవీ వేదికమీద దూరుపు మొగముగా గూరుచుండుము.

శంక—(అట్లు చేయుచున్నాడు)

బృహ—(అగ్నిని ప్రజ్వలింపజేసి) శంకరా నీచేతితో పార్వతి హస్తముబట్టుకొనుము.

శంక—(అట్లు చేయుచున్నాడు)

పార్వ—(పులకోద్భేదము నభినయించుచున్నది)

బృహ—వధూవరులగ్ని హవ్యాత్రునకు ప్రదక్షిణమొనర్తురు గాక.

(ఇద్దరు అట్లు చేయుచున్నారు)

బృహ—(పార్వతిచేతితో లాజహోమము చేయించుచున్నాడు)

పార్వ—(పొగగమ్ముటచే శ్రమనభినయించుచున్నది)

బృహ—శంకరా పార్వలిపాదపద్మమును చేతులతో సన్నికంటిమీదనుంచుము)

శంక—(చిరునగవు మొగముతో నూంకొనుచున్నాడు)

కులగిరులు—(సంభ్రమముతో) మహాత్మా ప్రమాణభూతుడగు పురోహితు డాజ్ఞాపించినట్లు చేయవలెను.

భూతగణము—(సంరంభముతో) కులగిరులారా త్రిలోకనియం
తయగుభగవంతుడునీలలోహితుడెట్లాజ్ఞాపింప బడుచున్నాడు

బ్రహ్మ—(నవ్వుచు నుభయులను వారించి) సర్వజననియామక
ము స్వతఃప్రమాణభూతమునగు వేదమేయిట్లువిధించుచు
న్నది కావుననట్లుచేయుము.

శంక—(ముడుచుకొన్న హస్తములతో పార్వతిపాదపద్మమును
సన్నికంటిపైమోపుచున్నాడు)

బ్రహ్మ—(మంత్రమును చెప్పుచు పార్వతివంకజూచి మోహితు
డై మంత్రము జెప్పుటమాని తనలో)
ఆహాయేమి యీమెరూపురేఖావిలాసము

చం. తమలపుటాకుసోరు వనితామణిమెత్తని మేనుతీరునే
త్రములుమెరుంగుడాలు వెలిదమ్ములనేలగజాలునింద్రని
లములుశిరోజముల్కరతలంబుగులాబిసుమంబు మేలుమే
ల్రమణిమనోహరావయవరమ్యత నెన్నతరంబెయేరికిన్.

అనిప్రకాశముగా తప్పులతో మంత్రమునుజదువుచు మో
హముచే పార్వతినిచూచుచున్నాడు

శంక—(తనలో) ఏమిభగవంతుడగు పద్మసంభవుడే మంత్రము
నుతప్పులుగా చెప్పుచున్నాడు అని (బ్రహ్మనుచూచితలపం
కించి) యిదియాకారణము చీ మత్తచిత్తా (అనిబ్రహ్మ పా
ర్వతిని జూచుచున్న మధ్యశిరమును చేతితో ఖండించు
చుచున్నాడు)

బ్రహ్మ—(మిగిలిన శిరములపై చేతులువైచుకొని) హా పరమేశ్వరా యీదీనుడొనరించు అపరాధమును క్షమింపదయ లేకపోయెనా అకటా నాకీకోరిక యేలకలుగవలె యిట్లీశిరంబేల కోల్పోవలెను. యిదంతయు నేజేసుకొన్న పురాకృతఫలము అనుభవింపక నెట్లుపోవును (అనిదుఃఖించుచున్నాడు)

విష్ణు—(బ్రహ్మనుజూచి) ఓయీ అంబుజసంభవా ఊరడిల్లుము పురాకృత కర్మఫలమనుభవింప నేరికిని దప్పదు గావున చింతనొందక కానున్నపని కానిమ్ము

బ్రహ్మ—(ఊరడిల్లి విధివిశేషమును సమాప్తి నొందించుచున్నాడు)

బృహ—వధూవరులు పురోహితుడగు బ్రహ్మకు నమస్కరింతురుగాక

(వధూవరులట్లు చేయుచున్నారు)

బ్రహ్మ—(చేయెత్తి)

తే. గీ. అఖిలజగములతలిదండ్రులైనమీకు
నెగడుతననన్యసులభమహానిందు ప్రేమ
భువనజాలార్తిహరమూర్తిబొడముగాత
తారకాంతకుడైనట్టితనయుడొకడు.

(అనిదీవించుచున్నాడు)

వృద్ధస్త్రీలు—(ప్రవేశించి)

తే. గీ. ఒండొరులకు దుల్యసురూపయుతులరగుచు
అతులబద్ధానురాగులైనట్టిమీకు
వెన్నెలకుచందమామకు వెలయురీతి
యిట్టిదనరానియొక ప్రేమబుట్టుగాత.

(అనిఆర్ద్రాక్షతలు చల్లుచున్నారు)

(అంతటరతిప్రవేశించుచున్నది)

రతి—(లేచిదోసిలియొగ్గి) ఉత్సాహము.
ప్రాకటాహిభూష ఘోర పాపవార్ధిశోషణ
క్ష్మీకళత్రమిత్ర వాతమిత్ర నేత్రయాంధకా
ఖ్యాక దేవతాహితాంధకారమిత్రసంతత
శ్రీకరానవీనచంద్రశేఖరాకృపాకరా॥

నాకవసపూజితాపినాకపాణిశర్వచా
మీకరాచలంబకాసచారుసోమశేఖరా
లోకపాలకాకపర్దిలోకిలోచనప్రభా
శ్రీకరానవీనచంద్రశేఖరాకృపాకరా॥

భీకరేభదైత్యనాశభీమవామదేవమం
దాకినీభుజంగదేవతాతరుప్రభాంగని
ర్వ్యాకులాంతరంగదుష్కృతాళిభంగసంతత
శ్రీకరానవీనచంద్రశేఖరాకృపాకరా॥

శోకదంభవాతదండశోకశిక్షితాసురా
నీకపాకశాసనాదినిర్జరార్చితాంఘ్రినా

శ్రీకభక్తలోకపాలలేఖధారుణీరుహా
శ్రీకరానవీనచంద్రశేఖరాకృపాకరా॥

ఏకరూపమైప్రపంచమెల్లనీవయయ్యుభ
ద్రైకశీలతన్వశింతువీవునిర్మలాత్మకా
లోకనాథనీకృపావిలోకనంబుజూపుసు
శ్రీకరానవీనచంద్రశేఖరాకృపాకరా॥

శంక—ఓపతివ్రతాశిరోమణీ నీప్రార్థనమెంతయు నాయంతరంగమున సంతసముజేసెను కావున

కం. ఏమిటికై ప్రార్థించెద
వేమిటినీకామితంబు నెరిగింపుమునీ
కామోదమునోసంగెద
నామాటనిజమ్ముగాగనమ్ముముమదినిన్.

రతి—దేవకార్యమునిమిత్తమపరాధ మొనర్చిన మన్మనోహరుని మరలసజీవునిగాను తమచరణారవింద సేవకునిగను నను గ్రహింపకోరుచున్నదానను

శంక—నీయభీష్టమెట్లోఅట్లేయగును

రతి—(సంతోషముతో) నేడుగదా నామనోహరుండు సజీవుండయినది అందుచేత నేనిప్పుడే పోయి నాకాంతుని గలసికొనియెదను (అనినిష్క్రమించుచున్నది)

హిమ—

శా. శ్రీకళ్యాణగుణాకరుండుతనుజన్నేపట్టెవిశ్వాత్ముడా
శ్రీకంఠుండుమదీయపూర్వసుకృతోత్సేకమ్మునన్బండెడు
న్నాకశ్రేణిమనోరథంబులుస్ఫురన్నవ్యాకృతిన్దాల్చుచు
న్లోకానందకరుండుమన్మథుడుసల్పున్వేండిగన్పుండువున్.

శంక — ఇంకనుసీకేమికావలయును

హిమ — అఖిలాభీష్టములు నేకూరినవారికింకేమి గోరికయుండు
ను అయిననుయిట్లగుంగాక

(భరతవాక్యము)

చ. సురపతిలోకెల్లప్పుడునొంపగుగాతబుధేంద్రులందరు
న్నరముయశస్కులైధరణిగ్రాలుతవర్షముకుంభవృష్టిగా
కురియగసస్యగర్భమయికుంభినియొప్పుతరాచకన్యల
న్వరులతోగూర్చికాలమునమానులుసాంద్రయశమ్మునొందుతన్

శంక — తథాస్తు తథాస్తు

(అందరునునిష్క్రమించుచున్నారు)

సమాప్తము.

శ్రీ శ్రీ శ్రీ

LATCHMI NARASIMHA SARASAMU.

BY

ASTAVADHANI

Puranam Ramachandra Sastri

Asthana Pandit

IN THE

SAMASTHANAM OF

M. R. Ry RAJAH VASIREDDI

Sree Chendra Mouleswara Prasaad Bahadur,

MANNAI SULTAN GARU ZAMINDAR

OF

Chintalapati Vonta Kistna District.

MADRAS

Printed at the Sreenikethanam Press

1908

Price One Anna

శ్రీరస్తు.

శ్రీలక్ష్మీనృసింహస్వామినేనమః.

లక్ష్మీనృసింహ సరసము.

ఇది

మహారాజ రాజశ్రీ రాజా వాసిరెడ్డి శ్రీచంద్ర మౌళీశ్వర

ప్రసాద్ బహదర్ మన్నెసుల్తాన్ చింతలపాటివంటు

జమీందార్ సర్ దేశ ముఖ్ మన్నెవార్ సర్కార్

ముర్తుజాన్నగర్ వగయిరా దొరవారి సంస్థాన

పండితుఁడయిన

అష్టావధాని

పురాణం-రామచంద్రశాస్త్రిచే

రచియింపఁబడి

చెన్నపురి:

శ్రీనికేతన ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1908

వెల 1 అణా.

పీఠిక.

అయ్యా,

నేనీ గ్రంథమును శ్రీలక్ష్మీనృసింహస్వామివారియందుగల భక్తిచే రచియించి శ్రీస్వామివారికి సమర్పించితిని యిందు లక్ష్మియు నృసింహమూర్తియు సరసమాడుకొనినట్లు వ్రాయఁబడినందున లక్ష్మీనృసింహసరసమని పేరిడితిని యిందుగల గుణదోషముల నెరింగి తెలుపుటకుఁ బండితులఁ బ్రార్థించుచున్నవాఁడ.

విధేయుఁడు,

పురాణం - రామచంద్రశాస్త్రి.

శ్రీరస్తు.

శ్రీలక్ష్మీనృసింహస్వామినేనమః.

లక్ష్మీనృసింహ సరసము.

శా॥ శ్రీలక్ష్మీయుదయించెఁ బ్రాగ్దిశని యు + క్షీణాంశుఁడై చందురుం
డాళీసంఘము నిద్రఁజెందెఁగలపం + బామోదమున్ జేయు నీ
పూలే మేల్కొనియుంటినీవునటులే + ప్రొద్దయ్యెనింకేమియీ
కాలంబందునఁజేయునానో తెలియం + గాఁజూచి వార్తించ్చుమా.

మ॥ ఇది యీలాగనిమీకుఁ జెప్పఁగలనా + యే నెంత శ్రీ నారసిం
హదయాసాగర నీదుపుత్త్రిఁడగునీ + యబ్జాశుగుండి త్రజిన్
నిదురం జెందఁడు ముద్దులన్ దనుపువా + నింగూడి యోచించి సౌ
ఖ్యదతన్ జెంగట సేవసింపఁగనువాఁ + డాశించినట్లాడుమా.

శా॥ నాతీక్షీరసరిత్పతీంద్రతనయా + నా ముద్దుబిడ్డండు నా
చేతోజాతునితోఁ బెంగూడి కిరణ + శ్రేణింబుకింగొల్పియీ
నీతోఁ బుట్టువు చందురుండు జగమున్ + జీకాకునొందించువాఁ
డీతీరాతనితోఁ బుట్టువగునీ + వేమింక నజ్జేసెనో. 3.

చం॥ జగములనెల్ల మోహమును + సంభ్రమములోఁ బడవైచియుంచున
వ్వగలుగు నీదు హామష్పృత + ప్రారము మింటఁజెడినీదుమాటనజ్
మిగులగరంచె నాతనువు + నీకిదె కొనగొనగ దానినిచ్చితిన్
దగుమువిఁ క్షేమిచేసిన ని + తంబినికింతరయ శక్తిమాధవా. 4.

చం॥ పలుకఁ బలనొక్కయర్థమును + భావమునందు మఱొక్కయర్థమున్
నిలిపి వచింపఁగాఁ దనరు + నేర్పును గల్గి చరించువారు కాం
తలు హరునంతవానినయి + నక్కదమ చెయ్యుల మోసఁబుచ్చఁగాఁ
గలుగుదు రేటు వారి తమ + కంబుల గుర్తెరుఁగంగ సాధ్యమే. 5.

చం॥ వనితల నమ్మరాదనుచుఁ + బల్కెఁ గీరద్దియ యథార్థమంచు నె
మ్మనమున విశ్వసింపఁదగు + మాట యొకో దనన మ్మువారె మో
హనియ సురాధినాథులన + హీనపరాక్రములన్ గరంచి వం
చన నొనరించు టీరెరుఁగ + సారసపత్ర విశాలలోచనా. 6.

ఉ॥ కొటుక రేకఁ దిద్దికొన + గన్నులవట్రువ గుబ్బదోయి పై
పైట నొయారముల్ గులుక + వైచి భువింబడి జీటు కొడఁగా
నీటుగఁ గుచ్చిళుల్ నిలిపి + నిల్చితి ముంగల మోహినీ మరిం
కేటికి కాలముల్ గడిపె + దిచ్చల పీర్చెదొ మోసగించెదో. 7.

మ॥ జగముల్ మూఁడిటియందునన్ జెలఁగి స్వాం + తచ్ఛక్తి చే మాయఁబు
చ్చి గుణోపేతులఁ జేసి మానుషవం + చింపంగ నా నిన్ను నే
వగవంచింపఁ దలంతువే డెము లిడన్ + వాంఛల్ మదిన్ గల్గె ప్రే
మగతిన్ జేకొని యారగింపుమిదుగో + మద్బింబ దిరాపల్లభా 8.

తే.గీ॥ ఒక్కచే శంఖమమరు వే + ఱొక్క చేయిఁ
జక్రమంబుజ మపరహ + స్తంబునందు
గిరుల వహియించు నేర్పున + పరలునొకటి
గానవి డెమిష్టుదనుపుము + గలదు ప్రేమ. 9

చం॥ పదియును నాల్గులోకములు + వానియధీశుల సాగరాళితో
నుదరమునందు నింపికొబు + ధోత్తము లెన్నఁగఁ బ్రాంతపల్కులన్

దుదిపిహరించునిఁ దనుపఁ + దొయ్యలి నేనెటులోర్తురాలము
డ్విదిగొని వేలాసంగినటు + లెంతయుఁ బ్రీతివహింపుమాధవా 10.

కం॥ తమలము నేఁడే మీ యొకవి
ధముగురుచిఁ దెచ్చిపెట్టెఁ + దరుణీయే మే
మిమురిఁగలిపితివో దాని ని
జము సెఱిఁగింపుము మనంబు + సంశయ మెడలన్. 11.

శా॥ ఏమీ మందులమారినా యెఱిగినీ + విశ్లేలసందేహమో
స్వామీ చెందితి దుష్టచిత్తయయి యే + వామాక్షి బోధించెనో
నీమీదన్ మనసెల్లనిల్పి సతమున్ + నేనుండ నేరోబలెన్
మోమాటంబొకయింతలేక యనెదే + ముంచెంచవే మాధవా.

తే-గీ॥ అబలయనరాని మాట నే + వంటినో కో
యింతలోనింతకినక్రొవ + హింప నేల
గాక తాళంబు వేయఁగాఁ + గలరు సతులు
వసుధనొక చేతనొకటన + భంబువట్టి. 13.

సీ॥ ఒకరిబిడ్డల పురిం + గొకరికిఁబసినాఁడె
తెంపువహించి మా + ర్పింపలేదు
పుడమి ఱేఁడుల నెల్ల + మోసఁబుచ్చఁగ నెంచి
మారురూపులనూని + మసలలేదు
వేల్పులఁగొలుచుట + వెఱ్ఱితనంబంచు
యుక్తుల వెదఁజల్లి + యుడుపలేదు
కనికర మంతరం + గమునం దొకింతక
లేక నారుల విద + ళింపలేదు. 14.

తే॥ గీ॥ కొంచియుంటివో యేమేమి + కఠినమయిన
పనులనాయందు సామాన్య + భామినులను
గల్పినీకిటుఁజుల్కన + గావచింపఁ
జెల్లెనమ్మక చెల్లల + క్ష్మీనృసింహ 15.

శా॥ ఇప్పాటన్ దగపంచుఁబల్కెదవునీ + కేచెల్లెనీవార్తలన్
జెప్పంబూనినఁ గల్పముల్ గడిచెడున్ + సింగారమోకీవిరో
మెప్పొనిశ్చలమో మరేమికలదో + మీవారికిన్ నీకునున్
దప్పుల్ సేసితొలేదొ పల్కవగుటన్ + సైరింపఁగాఁజెల్లెఁ బో 16

సీ॥ తగుచెలంతుకవు నీ + దగుచెల్వమెన్నఁగా
వలనొనెయునినాఁడు + పలుకకొక్క
తరుణిరో నినువీడి + తాళలేననితమ
కించివక్షమున నె + క్కించుకొనవె
యొకకాలమున మద్వి + యోగమునందిచె
ట్టుల వేఁడవే నన్నుఁ + జెలియఁగోరి
కినియుక కూర్చిన + యినవిన్న నేలుడు
ననవె యానాఁడల్ల + పనికివేఁడి. 17.

తే॥ గీ॥ యట్టిగుణశాలివీవిప్డు + బెట్టిదమగు
పల్కునేట్లాడితో నాఁటి + వాఁడవీవు
కావొక్షమలేదో యింకొక + కాంతయందుఁ
జిత్తముండెనో తెల్పుల + క్ష్మీనృసింహ. 18.

కం॥ పురుషుల మనమెరుగఁగదు
స్తరమా యువతీమనంబు + ధాతకునయినన్
దరమా తెలియఁ బదంబుల
ధరపై నటునీట నగునె + తరుణీ తెలియన్. 19.

తే॥ గీ॥ స్వచ్ఛమైనట్టికులమున + జన్మమంది
పాలవెల్లికిఁబట్టినై + పట్టినీదు
కరముఁజెన్నొందునన్న నీ + కెరుఁగరాదె
నవ్యసరసిజనేత్ర శ్రీ + నారసింహ. 20.

సీ॥ పొంగు కలిగి యట్టి + బొబ్బలనిడు భయం
కరరూపుఁడై నిన్నుఁ + గన్నతండ్రి
యొల్లనుఁ జెలఁచుచు + నుండ నీతల్లికి
నీచోపసరణంబు + నిత్యవృత్తి
గురునకు నామంబుఁ + గూర్చునీయన్నఁ
బధికసంతతి బాధ + వలుపఁబడెడు
నొకరికిమదవృద్ధి + నొసఁగునిన్ జనులెల్లఁ
జంచలవని కడుఁ + జాటుచుండ్రు 21.

తే॥ గీ॥ మూఁడుజగములవారుమి + మ్ములనుమమ్ము
నెరిగియుండురు వర్ణింప + నేలపుగున
మిన్న వినుము మమ్ముపుట్టిల్లు + మేనమామ
యొద్దఁబొగడెడు నట్టుల + నుర్విలోన. 22.

మ॥ వనజాక్షా విను నీకు మామశయునా + వాసంబుమాతండ్రిలో
చనమున్ మానసమై వెలుంగఁగనవే + చర్చింపమాయన్న నీ
తనయారత్నము బిడ్డనిచ్చినది యా + ధాతాంగి మాతల్లినే
వనితన్ దాసినివీరునీకుఁబరులా + వర్జింప దూషింపఁగన్. 23.

ఆ॥ వె॥ మన్మనోపహారి + మదిలోనఁగినియకు
మమతదీర్పవేగ + మాటవరుస
వచ్చినట్టివానిఁ + బంతంబువహియించి
అలన గూర్చికొని త + లఁపున నిడకు. 24.

ఉ॥ జీవితనాథ నీవలుకఁ + జెందిననాయుసురెట్లునిల్చునీ
సేవకురాలఁ జిత్తజుఁడు + చిత్తముఁగొందల మందఁజేసెడున్
మోవినియానుదాన ముద + మున్ గనఁ గౌఁగిలిఁబట్టుదానఖు
భావమునందుదాన సెల + వా రతికై నిగమాచలాలయా 25.

శా॥ నేనైనన్ దమిఁబట్టఁజాలఁగలనా + నీకంటె మున్ముందుగా
నానన్ మోవినిఁగన్నదోయిఁబునుకన్ + స్వాంతమ్మునన్ నిల్చిష్ర
ప్పానూనాస్త్రిఁడుదాఁదరించురతికై + యత్యంతమోయిందిరా
నానన్ జెందకునీవిరేక ముడిసా + నందమ్మునన్ విచ్చెదన్ 26.

తే॥ గీ॥ సెజ్జయందముఁగోరదు + చెలువనిమదిఁ
గిన్కఁదలఁపదు వచ్చునే + గికివెఱవదు
తటినిఁజేచదు తుదిగాన + దెఱకగనదు
మోహమెంతటిదోకాని + పురుషసింహ. 27.

సీ॥ ముంగెరా నీకొక్క + మొక్కుసల్పెదమోవి
నానుచోఁదటుకున + నడ్డుపడకు
మంజిఁజేసెద + హారమా చన్నులఁ
బట్టుచోనునుఁజిక్కు + వడుపవలదు
కాంచినీగజ్జెల + కలరవమెన్నెద
విప్పపోక్కిలివట్టె + గప్పఁజనదు
కౌశనీయందముఁ + గరఘునుతించెదఁ
గూటమినిబెదరఁ + గొట్టఁబోకు. 28.

తే॥ గీ॥ మనుచునీయాభరణముల + నభినుతించి
వేడుకొంటిని నిన్నిఁక + వేడువాఁడ
చివురువిల్కానికేళి నేఁ + జేయునట్టి
తప్పులను క్షమియింపఁగాఁ + దలిరుబోఁడి. 29

తే॥ గీ॥ మహిని యఘటనా ఘటనాస + మర్థశక్తి
గలిగి దనరిన వాని ని + న్నొలసి యడ్డ
గింప క్షమియింపగలరెని + లింపులయిన
యప్రమేయ చతుర్భుజ + యమల చరిత. 30.

శా॥ ఫుల్లాబ్జేక్షణ మాచితే యొకటనం + భోదాతశుభ్రాంగుఁడై
మెల్లన్ గప్పెగిరీంద్రయుగ్మమును సం + ప్రీతిన్ విలోకింపగా
నుల్లంబిత్తఱిఁ దత్తరంబుపడు నీ + యుక్తిన్ దొలంగించియు
త్ఫుల్లాసంబునఁ జూపుమాగిరులనీ + కొప్పింతు నాసంపదన్.

చం॥ కులిశముఁ జేతఁబట్టిగిరి + కోటినడంచు బలారిపట్టిచే
తులఁబలుగాయముల్ వఱపు + మున్ గనుఁడంచుఁదలంచివచ్చుని
న్నెలకువముం దెగన్గొనిస + మీపముకన్ వసియించుమబ్బులో
మలగవదాగబీతివిను + మావెలిఁ బుచ్చఁగ నాయమాహరీ 32.

సీ॥ జననసమయమునఁ + జయ్యనవెడలితి
రమణిరో కంసకా + రాగృహంబు
కలఁచి దురాత్ముశి + క్షనొనర్చివచ్చితి
లీలతో వెడలి కా + ళిందిమడుఁగు
నడవిలో నడుమఁ ద్రు + ణావర్తుఁ డెసఁగఁగఁ
బన్నినమాయలఁ + బడకయుంటి
చిమ్మచీకటులకు + నిమ్మగునలజాంబ
వంతునిగుహవెలు + వడితినాఁడు. 33.

తే॥ గీ॥ కానిసీనాభికూపంబు + లోనమునుఁగు
నుల్లమునుఁదీయఁగాఁజాల + కున్నవాఁడ
యేమికారాగృహంబోయి + దేమిమడుఁగొ
యేమిమాయయొ మరియుని + దేమిగుహయొ. 34.

ఆ॥ వె॥ నాన నాభిబిలము + ననునీదు చిత్తము
సొరఁగదానితోఁడ + సొగసుకాఁడ
నిన్ను నామనమున + నిల్పితిఁ దరియింపఁ
గోరికలు ఫలింపఁ + గూర్మిఁ బెంప. 35

కం॥ చెలి నీమానసమున న
న్నిలిపినచోఁ దవులనున్న + నీసిబ్బెపుఁ గు
బ్బలపై వసింపఁ జేయఁగ
పలదా చెలికాని సేగి + వారింపంగన్. 36

ఉ॥ గుబ్బలులన్ వసింప గజ + కుంభములన్ నఖరాజి గ్రుచ్చి త
బ్బిబ్బొనరించి మత్తములఁ + బెల్లుగ నెల్లెడఁ జల్లరాజవై
నిబ్బరపాటు లేక రమ + ణీయ నృకేసరి యిట్టులాడఁగా
నబ్బురమయ్యెడుఁ బ్రియువ + యస్యత్రయీ విపులాధరాలయా

తే॥ గీ॥ కలికి మాటలఁ గాలంబు + గడుపఁ బోకు
చాలఁ బ్రొద్దయ్యె మరుబాళిఁ + దూలినాఁడ
ప్రాపుఁ జేరితి బ్రతికింప + భరము నీది
నా తెఱఁ యొసంగి రతిఁ దన్పి + వనరుహాక్షి. 38

కం॥ రమ్మా మానవసింహా
యిమ్మా పరిరంభణంబు + నిదె నా తెఱఁగై
కొమ్మా నీవి వదలెను ను
నమ్మారఁగ నుకమొసఁగుము + నవ్యాజుకేళిన్. 39

సీ॥ అమృతంపురుచికన్న + యలఁతియౌ కెమ్మోవి
యాబల యింకొకసారి + యానవిమ్ము

వరుని సతతంబు దయనుబ్రో + వంగవలయుఁ
గీర్తిశుభముల నొసఁగిల + క్ష్మీనృసింహ. 49.

మ॥ ప్రమదారత్నమ భక్తియుక్తుఁడసదృ + గ్భావుండు వేదాంతస
క్తమనస్కుండలరాజు నీవెరుఁగవో + కల్యాణముల్ గూర్తుస
త్యము నీకోరిక రామచంద్రకవికో + వ్యాసక్తసంతోషధీ
రుమహిన్ బ్రోతునువాసిరెడ్డికులచం + ద్రున్ జంద్రమౌళీశ్వరున్
50.

ఇది

పురాణసంశోపయః పారావారరాకా

చంద్రోభయభాషాప్రవీణ

రామచంద్రప్రణీతంబయిన

లక్ష్మీనృసింహసరసము

సమాప్తము.

ప్రకటన.

వనితావిలాసము రు 0-2-0.

ఇది యొక శృంగారగ్రంథము. పురుషుఁడొకస్త్రీనిగురించి విధముల విలపించును. యామినీపూర్ణతిలకను వీడిబిల్హణుఁడు, రా వీడికృష్ణుఁడు తారనువదలి చంద్రుఁడు పరితపించినటుల వ్రాయఁ పద్యములవలె మనోహరములయిన పద్యము లిందుగలవు.

ప్రశ్నఫలపత్రిక్శని రు 0-2-0

ఇందులో మనసునఁదలఁచుకొనిన ప్రశ్నలకు సరియయిన ర రములువచ్చును. ప్రశ్నలుచూడవలసిన రీతియుఁగలదు.

లక్ష్మీనృసింహ సరసము.

లక్ష్మియు నృసింహమూర్తియు సరసమాడుకొనుట చక యుండును మనమున కానందము గలుగును ముక్తినిచ్చును. 10 వారి!! 2 ప్రతులంచిఫము నీయఁబడును

ఇందులో నొక్కప్రతి కొనినవారికయినను 2 అణాలు పో ంపుకొను పోస్టుఖర్చులు వేరు గాభరించవలెను.

కావలసిన నాకు వ్రాయవలయును

పూర్ణాంబ-రామనాథశాస్త్రి

ముక్తీశ్వరపురం సంస్థానము

జగ్గయ్యపేట